# భ్రూణ హత్యలను సంపూర్ణంగా.. నివారిద్దాం..!

**- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి**




**ఆదోని,అక్టోబరు 30,ప్రభాతవార్త**
సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషి చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతిలు అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నందు భ్రూణహత్యలు నివారించడం పిసి పిఎన్‌డిటి చట్టంపై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. డివిజన్ పరిధిలో 48స్కానింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా ఐదు కేంద్రాలు అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకోగ వాటిని ఇన్‌స్పెక్షన్ చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని డిప్యూటీ డిఎంహెచ్ఓ తెలిపారు. అంతకుముందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు ఈనెల 19న జిల్లా స్థాయిలో కర్నూలు టౌన్ మోడల్ స్కూల్ నందు వ్యాసరచన,ఉపన్యాసం పెయింటింగ్ పోటీలు నిర్వహించగా ఉమ్మడి ఆదోని డివిజన్ నుండి నలుగురు విద్యార్థులు ఎన్ ఎస్ సందేశ్,టి సౌమ్య,అనుప్రియ, మహేంద్రలు గెలుపొందగా వారికి సబ్‌కలెక్టర్ ప్రశంసపత్రం, మొమెంటోను అందచేసి అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నాగప్రసాద్,చిన్న పిల్లల డాక్టర్ పరిమళ,డెమో అధికారి శ్రీనివాసులు,డిప్యూటీ డెమో అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా మానిటరింగ్ కన్సల్టెంట్ అధికారి సుమలత,డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి, ఎంఈఓ-1 రాజేంద్ర,ఎంఈఓ-2 శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దృష్టిలో మీసేవలు.. ఉన్నట్టా..లేనట్టా..!?

**ఆదోని,అక్టోబరు 30,ప్రభాతవార్త**
ఒకప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే దిశగా ఆలోచించి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మీసేవలు ఎంతోమంది ప్రజల మన్ననలు పొందాయి. అవే మీసేవలు గత వైసిపి ప్రభుత్వంలో అధోగతి పాల య్యాయి. అంతేకాకుండ ప్రత్యామ్నాయంగా సచివాలయాలు తీసుకొచ్చారు. కానీ మీసేవలు అందించినంతగా సచివాలయ ఉద్యోగస్తులు ప్రజలకు సేవలు అందించలేకపోయారు. సచి వాలయ ఉద్యోగస్తులు కూడా మీసేవలు కనుమరుగు కావాలనే దురుద్దేశ్యంతో మీసేవలో అర్జీ పెట్టుకున్నా అప్లికేషన్స్ చెల్లవని ప్రజలకు ప్రచారం చేశారు. మీసేవలకు ప్రజలు వెళ్లకుండ దూరం చేశారు. దీంతో మీసేవ నిర్వాహకులు నష్టాలపాలై,అప్పు తెచ్చి పెట్టుకున్న మీసేవ నిర్వాహకులు అప్పులపాలయ్యారు. దీంతో కొంతమంది మీసేవలు వదిలి కూలీలకు వెళ్లారు. మరికొంతమంది పెద్దపెద్ద పట్టణాలకు వలసవెళ్లారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది మరి ఈ ప్రభుత్వంలో మీసేవలు పునరుద్ధరింపబడతాయా లేక అధోగతిపాలేనా అనే విషయం ప్రభుత్వం తేల్చిచెప్పాల్సి ఉంది. ఇప్పటికే సచివాల యం ఉద్యోగస్తులు మీసేవలపై చిప్పచూపు చూస్తున్నారు. మీసేవ వల్ల ప్రభుత్వంకు ఆదాయమే తప్ప నష్టంలేదని ప్రతిరోజు 14గంటలు ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటుందని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నామని మీసేవ నిర్వాహక సంఘం వారు విన్నవించుకుంటున్నారు.




# వెలుగు పూల జావళి..దీపావళి..!

**కోసిగి, ప్రభాతవార్త**

- మనిషిలోని రాక్షస ప్రవృత్తిపై దూసిన చురకత్తి దీపావళి..
- టపాసుల కేళి..ఆనందాల రవళి..ప్రభవించే దీపావళి..
- మనుషుల బాధలను మతాబులతో మసిచేసే దివ్వెల పండుగ..దీపావళి..

"దీపావళి అంటే దీపాల వరుస, అంధకారాన్ని పారదోలేది వెలుగు..ఆ వెలుగును అందించేది దీపం..అలాగే మనిషిలోని అజ్ఞాన అంధకారాన్ని తొలిగించి జ్ఞాన జ్యోతిని వెలిగించాలనే నిగూడార్థంతో జరుపుకునే వేడుక దీపావళి.. విజయానికి, 'నరకబాధల' నుంచి విముక్తి పొందిన సంతోషానికి ప్రతీక దీపావళి"



అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలి, విజ్ఞాన కాంతులను ప్రసరింప చేసేదే దీపావళి.. తిమిరంపై సమరం సాగించి, విజయం సాధించి, వెలుగు దివ్వెలను వెలిగించేది..మన జీవితంలో కష్టాల చీకట్లు శాశ్వితం కాదు.. సుఖ సంతోషాల కాంతులు వస్తాయి..అందుకే నిరుత్సాహ పడకుండ జీవనసారం సాగించాలి అనే అంతరార్థం దీపావళి పండుగ మానవాళికిచ్చే మహత్తర సందేశం..అందుకే చీకటిని తోలుతూ వెలుగులు తెచ్చే పండుగా, విజాయనికి ప్రతీకగా దీపావళి పండుగను జరపుకుంటారు.. ఒక్క మాటలో చెప్పాలంటే..మన సంస్కృతి సంప్రదాయాలకు సజీవ సాక్ష్యాలు మన పండుగలు..వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్వె దీప్తుల దీపావళి.. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి..ఈ పండుగ ప్రతియేటా అశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు అశ్వయుజ బహుళ చతుర్ధశి..దీన్ని నరక చతుర్థశిగా జరుపుకుంటారు..ఇక మూడో రోజు బలి పాడ్యమి. ఇది దేశంలోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే జరుపుకుంటారు..మొదటి, రెండు రోజులు మాత్రం దేశవ్యాప్తంగా దీపావళి పండుగ నిర్వహిస్తారు.. దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు"..

**నరక చతుర్థశి..దీపావళి:**
దీపావళి పండుగను ఎందుకు జరుపుకుంటానడానికి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి..అందులో ప్రధానమైనవి.. 'నరకవధ...'బలి చక్రవర్తి రాజ్యదానం'..శ్రీరాముడు రావణ సంహారానంతరం అయోధ్యకు తిరిగి వచ్చి భరతునితో సమావేశమవటం వీటిని పురస్కరించుకుని పండుగ ప్రాధాన్యత సంతరించుకుంది...కాగా విక్రమార్క చక్రవర్తి కథ తప్ప మరి ఏది వ్రత గ్రంధములలోనూ, ధర్మశాస్త్ర గ్రంధాలలోను కనిపించదు..ధర్మసింధు వంటి అన్ని గ్రంధలలోను బలి చక్రవర్తి కథ మాత్రమే వివరింప బడింది.. నేడు దీపావళి అనగానే మనకు గుర్తువచ్చే బాణా సంచ కాల్పులకు ఆచారమైన నరకాసుర వధ అభిప్రాయం..ఇందులో జ్యోతిశాస్త్ర సంబందమగు రహస్యం ఇమిడి ఉన్నదని కొందరి అభిప్రాయం.. ఏదైతేనేమి ఓ మంచి సందేశాన్ని ఇచ్చే, మన సంప్రదాయానికి అద్దం పట్టే పండుగ దీపావళి..

**నరకాసుర వధ..నరకచతుర్థి:**
దీనికి ఓ పూరాణ గాధ ఉంది..ఇది కాస్తా పురాణాల ప్రకారం చూస్తే..విష్ణు ద్వేషి అయిన హిరణ్యాక్షుడనే రాక్షసుడు భూదేవిని అపహరించి సముద్రంలో దాక్కున్నాడు..విష్ణుమూర్తి వరాహ అవతారం ధరించి సముద్రమున ప్రవేశించి ఆ రాక్షసుడిని చంపి, భూమిని మరల పైకి తీసుకువస్తాడు..ఆ సమయంలో వరాహ అవతారములో నున్న విష్ణువు వలన భూదేవి గర్భం దాల్చుతుంది..విష్ణువు తాను త్రేతాయుగమున రామావతారమున రావణ సంహారం చేసిన పిమ్మట నీవు శిశువును ప్రసవింపగలవని భూదేవికి వరమిస్తాడు.. త్రేతాయుగమున జనక మహారాజుకు సీతాదేవి భూమి నుండి దొరికినప్పుడు, భూదేవి జనకుని వద్ద తనకొక ఉపకారం చేయవలెనని ప్రమాణం చేయించుకుంటుంది..ఆ ఇచ్చిన మాట ప్రకారం జనకుడు రావణ వధానంతరం జన్మించిన భూదేవి కుమారుని పెంచి, నరకుడని పేరు పెట్టి విద్యా బుద్ధులు నేర్పిస్తాడు..నరకుడికి పదహారు ఏళ్లు వచ్చినప్పుడు భూదేవి అతనిని గంగాతీరంకు తీసుకెళ్లి అక్కడ అతని జన్మ వృత్తాంతాన్ని వివరిస్తుంది.. విష్ణుమూర్తి ప్రత్యక్షమై శక్తి ఆయుధాన్ని, దివ్య రథమును అనుగ్రహించి కామరూప దేశంను పాలించుకోమని చెపుతారు..దీంతో నరకుడు ఆ ప్రాంతాన్ని చాలా ఏళ్లుగా పరిపాలిస్తాడు.. ఇక ద్వాపర యుగంలో నరకుడికి బాణుడు అనే రాక్షసుడితో స్నేహం ఏర్పడి ఆ ప్రభావంతో లోకానికి హాని కలిగించేవాడిగా తయారవుతాడు.. ఎన్నో దుష్కార్యాలకు పాల్పడుతాడు. అంతేకాక ఒకసారి వశిష్ట మహార్షిని కామాఖ్యాదేవి ఆలయానికి వెళ్లకుండ ఆలయ తలుపులు మూయిస్తాడు..దీంతో కోపగించిన వశిష్ట మహార్షి నీవు గర్వంతో మితిమీరి పోతున్నావు..నీ జన్మదాత చేతనే మరణిస్తావని శపిస్తాడు.. దీంతో ఆ శాపానికి భయపడి నరకుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి దేవతలు, రాక్షసుల నుండి ఏలాంటి మరణం లేకుండా వరం పొందుతాడు..ఈ వర గర్వంతో తన కుమారులతో పాటు సేనానులతో కలసి ఇంద్రాది దేతలను జయిస్తాడు..రుషులను బాధించడంతో పాటు పదహారువేల రాజ్య కన్యలను చెరపట్టుతాడు.. ఇక నరకుడి బాధలు భరించలేక ఇంద్రాది దేవతలు ద్వాపర యుగమున విష్ణుమూర్తి అవతారంలో ఉన్న శ్రీ కృష్ణుడిని ప్రార్థించి రక్షించాలని కోరుతారు..దీంతో నరకుడిపై యుద్ధం చేసేందుకు శ్రీ కృష్ణుడు కామరూప దేశానికి వెళ్తాడు..శ్రీ కృష్ణుడితో పాటు సత్యభామాదేవి కూడా రణ రంగానికి వస్తుంది..ఇక ఇరువురి మద్య ఘోర యుద్ధం జరుగుతుంది.. నరకుడి ఆయుధ భ్రమకు శ్రీ కృష్ణుడు కాస్తా మూర్చపోతాడు..దీంతో ఆగ్రహించిన సత్యభామా నరకుడిని సంహారిస్తుంది..ఆశ్వయుజ కృష్ణ చతుర్థశి నాటి రాత్రి రెండు జాములకు నరకాసుర సంహారం జరగడంతో...

• వివరాలు 2లో

# పల్లె పొమ్మంటుంది.. పట్నం రమ్మంటోంది..!

- పల్లెల్లో ఉపాధిలేక ఆలూరు మండలం రూరల్ ప్రాంతాలైన అరికెర అరికెరతండా కొత్తపేట బిలేహాల్ విరుపాపురం తెలంగాణకు వలసబాట పట్టారు
- వంద రోజుల పనిదినాలు అధికారులు చూపించకపోవడంతో తెలంగాణకు ఉపాధి కోసం వెలుతున్నామన్నారు




**ఆలూరు రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త:**
ఆలూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పనులు లేకపోవడంతో ఉపాధి కోసం గుంటూరుతోపాటు పక్క రాష్ట్రాలైన తెలంగాణ, బెంగళూరుకు వలసపోతున్నారు. అయితే ఈసారి అనుకోని పరిస్థితుల్లో అధిక వర్షం కురవడంతో పంటలన్ని వర్షానికి నాశనమైపోయాయని పత్తి, మిరప వంటి పంటలకు మద్దతు ధర లేకపోవడంతోపాటు ప్రభుత్వం కనీస నష్టపరిహారం చెల్లించడంలేదంటూ పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక ఇక్కడ సరైన ఉపాధి లేకపోవడంతో పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం పై ఏపీవో శ్రీనివాసులును ప్రభాతవార్త వివరణ కోరేందుకు ఫోన్‌చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

**ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించాలి : రాఘవేంద్ర, బిలేహాల్**



తాను డిగ్రీ వరకు చదివనని ఇక్కడ ఎలాంటి ఉపాధి దొరకకపోవడంతో ఊరిలో అమ్మనాన్నలతో కలిసి పొలం గుత్తకు తీసుకుని ఐదెకరాల్లో పత్తి వేశామన్నారు. అధిక వర్షం కురవడంతో పంట మొత్తం పాడైపోయిందని పొలం గుత్త కోసం రూ.2లక్షల అప్పు చేశామని దాన్ని తీర్చుడానికి ఊరి వదలి వెళ్లాల్సి వస్తుందని అయితే ప్రభుత్వం కనీసం వంద రోజుల పనిదినాలు ఇక్కడ కల్పించి ఉంటే ఇక్కడే ఉండి చదువుతూ పనిచేసుకునే వాడినని రాఘవేంద్ర తెలియజేశారు.

**అప్పులు తీర్చేందుకు : వీరేంద్ర, విరుపాపురం**



నేను ఐటీఐ సెంకండియర్ చదువుతు న్నానని మా సొంత పొలంలో మూడెకరాల్లో మిరప వేయగా అధిక వర్షంతో తెగుళ్ల సోకి పంటంతా నాశనమైందని వీరేంద్ర తెలిపారు. పంట కోసం లక్ష రూపాయల అప్పు చేశామని కనీసం పెట్టుబడి కూడా రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చడానికి వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అలాగే మధ్యలోనే చదువు వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వీరేంద్ర తెలిపారు.

# మధ్యాహ్న బోజన పథకంలో.. పురుగులు, కుళ్లిపోయిన గుడ్లు సరఫరా..!

: విద్యార్థుల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న గుడ్ల ఏజెన్సీ నిర్వహకులు
: ఆత్మకూరు పట్టణంలో బాలికల ప్రభుత్వ పాఠశాలలో కుళ్లిన, పురుగులు పడ్డా గుడ్లు విద్యార్థులకు పంపిణి
: విద్యార్థులకు పౌష్టిక ఆహారం అంటే ఇదేనా.. ప్రశ్నించే నాదుడే కరవైయ్యారు
: గోడౌన్‌లలో గుడ్ల తనిఖీలు మరచిన ప్రభుత్వ అధికారులు




**ఆత్మకూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలకు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చిన్న పిల్లలకు వివిద ఏజెన్సీల ద్వారా విద్యార్థులకు మద్యాహ్న బోజన పథకంలో పౌష్టిక ఆహారం అందించేందుకు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్నపూర్ణేశ్వరి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశా లలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేస్తుంది. మెను ప్రకారంగా విద్యార్థులకు ఏజెన్సీల ద్వారా గుడ్లు సరఫరా చేస్తున్న విషయం. అందరికి తెలిసిందే. అయితే విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించే ఆశయం నీరు కారిపోతుందని చెప్పవచ్చు. పురుగులు, కుళ్లిపోయిన గుడ్లను సరఫరా చేస్తూ చేతులు దులుపుకుంటున్న ఏజెన్సీల నిర్వహకులపై అధికార యంత్రాంగం ఎందుకు మౌనం పాటిస్తుందో అర్థం కావడం లేదు. ముందే కల్తీ ఆహారంతో వివిద రకాల రోగాల భారీన పడుతూ రోజుకు ఒక కొత్త రోగం పుట్టుకొస్తున్న నేపధ్యంలో విద్యార్థులకు మద్యాహ్నాబోజన పథకంలో పురుగుల పడ్డా విందు బోజనం ఎలా చేస్తారు అనే విషయం ఆలోచన లేకుండా పోయింది. వందల మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో ఒకటి కాదు, రెండు కాదు దాదాపు కొన్ని గుడ్లలో పురుగులు మరికొన్ని గుడ్లలో కుళ్లిపోయిన దుర్వాసన రావడంతో విద్యార్థులకు ఏమి చేయాలనో అర్థం కాలేదు. వెంటనే కొందరు పట్టణానికి చెందిన వ్యక్తులు అక్కడికి చేరుకోని కుళ్లిపోయిన గుడ్లను పరిశీలన చేశారు. రోజు ఒక రోగం పుట్టుకొస్తున్న నేపధ్యంలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మేము ఏమి చేసిన ప్రశ్నించే వారు ఎవరు ఉన్నారంటూ ఇష్టారాజ్యంగా కుళ్లిపోయిన, పురుగులు పడ్డా కోడిగుడ్లను సరఫరా చేయడం ఎంత వరకు సబబు అన్ని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోడి గుడ్ల ఏజెన్సీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోడౌన్‌లలో నిల్వ ఉంచిన గుడ్లను సరఫరా చేస్తున్నారా లేక అప్పటికప్పుడు వచ్చిన స్టాక్ అందజేస్తున్నారా అనే విషయం తెలియాల్సి ఉంది. మరో వైపు ప్రభుత్వ అధికారులు కోడిగుడ్ల గోడౌన్‌లను మరచిపోవడంతోనే ఇలాంటి సంఘనలు ఎదురువుతునే ఉంటా యి. ఇప్పటికైన అధికార యంత్రాంగం కుళ్లిపోయిన, పురుగులు పడ్డా గుడ్ల సరఫ రాపై చర్యలు తీసుకుంటారా లేక వదిలి వేస్తారా అనే విషయం తెలియాల్సి ఉంది. మద్యాహ్న బోజన పథకంలో విద్యార్థులకు కోడిగుడ్లతో విందు బోజనం చేస్తే ఆనారో గ్యాలకు గురికావడం తప్పదు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.







# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 30, ప్రభాతవార్తః**
ప్రజలందరి జీవితాల్లో ఆనందకాంతులు నిండాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించి విజయానికి ప్రతీక దీపావళి పండుగ అని దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ప్రతికుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, రాష్ట్ర జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

# స్వీయ సత్పవర్తన ద్వారానే అవినీతి నిర్మూలన : కలెక్టరు రాజకుమారి

**నంద్యాల, అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి**
అవినీతి అంతమొందించే ప్రక్రియ స్వీయ సత ్ప్రవర్తన ద్వారానే సాద్యమువుతుందని జిల్లా కలెక్టరు రాజకుమారి ఉద్ఘాటించారు. బుధవారము కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లోవిజిలెన్సు అవగామణ వారోత్సవాల్లో అమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జేసి విష్ణుచరణ్ విజిలెన్సు ఇంచార్జి డియస్‌పి కృష్ణారెడ్డి జిల్లా అదికారులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాటాట్లడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వారంలో బాగంగా ఈ సంవత్సరము అక్టోబరు 28నుండి నంవబరు 3వ తేది వరకు విజిలెన్సు అవగామణ వారోత్సవాలు నిర్వహించ కోవడము జరుగుతుందన్నారు. ఈ ఏడాది దేశం యొక్క శ్రేయస్సు కోసం సమగ్రత సంస్కృతి అనే నినాదముతో



కేంద్ర రాష్ట్ర ప్రభుత ్వం ప్రవేశపెట్టిందని ఈ మూడు పదాలలో ఎంతో అంతర్లీనతీ దాగి ఉందని పౌరులలో స్వీయ సత్పవర్తన అలవరుచుకొని అవినీతి రహిత సమాజానికి తోడ్పాటు అందించాలన్నారు. మన సత్పసవర్తన ద్వారనే అవినీతి నిర్మూలన సాద్యపడుతుందన్నారు. అవినీతి వల్ల ప్రపంచంలో మన దేశాన్ని అత్యుత్తమ కేంద్రముఎందుకు చూపించలేక పోయామో మనకు నమమే ప్రశ్నించుకోవాల్సిన అవసరము ఉందన్నారు. ప్రభుత్వంసరఫరా చేసిన రేషన్ బియ్యం రకరకాలు గ్రౌండింగ్ చేయడము వల్ల ప్రభుత్వానికి కెజికి రూ 40రూపాయలు ఖర్చు అవు తుందని ఈ బియ్యాన్ని సక్రమంగా వినియోగించు కోకుండా తక్కువ రేటుకు విక్రయించడము లాంటి వ్యత్యాసాలకు స్వప్తి పలికి సరి చేసేందుకే తగు చర్యలు చేపట్టాలని కలెక్టరు ఉదాహరించారుఅలాగే నకిలీ విత్తనాలు రసాయనిక ఎరువులతో రైతులు రైతులనే మోసం చేసుకునే పరిస్థితుల నెలకొన్నాయని అమె అవేదన వ్యక్తం చేశారు. నిబందనలతో సంబందము లేకుండా అవినీతిని ప్రోత్సహిస్తూ పనులు చేయించుకునే పరిస్థితి నెలకొనిందన్నారు. ప్రతి సంస్థలో విజిలెన్సు విబాగం ఉన్నప్పటికి మన దకృథం మార్చుకోనేంతవరకు అవినీతి కొనసాగుతునే ఉంటుందన్నారు. జేసి విష్ణుచరణ్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన గురించి విజిలెన్సు వారోత్సవాలు నిర్వహించుకోవడము దురదృష్టకరమ న్నారు. అవినీతిపై బారత ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికి తెలిసి తెలిసి తప్పులు చేయడము జరుగుతోందన్నారు. జిల్లా వ్యవసాయ అదికారి మరళీకష్ణ అగ్నిమాపక అదికారి డిఆర్డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి మున్సుపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి జిల్లా వైద్యఅరోగ్య అదికారి డాక్టరు రమణ, జిల్లా ఖజానా అదికారి లక్ష్మిదేవి, సంక్షేమ అదికారులు తదితరులు పాల్గొని అవినీతి నియంత్రణపై తమ అబిప్రాయాలను వెల్ల బుచ్చారు.అంతకు ముందు విజిలెన్సు ఇంచార్జిడియస్‌పి కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవినీతి నియంత్రణపై అదికారులలో అవగామణ కల్పించారు.

# అవుకు అభివృద్ధి ఎస్సీ కాలనీ నుండే

**- సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ : మంత్రి బీసీ**

**అవుకు, అక్టోబర్ 30, ప్రభాతవార్తః**
అవుకు పట్టణాభివృద్ధి ఎస్సీ కాలనీ నుండి మొదలు పెట్టడం జరుగుతుందని రాష్ట్ర రోడ్ల మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి బీసీ భూమి పూజ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అవుకు మండలాన్ని అభివృద్ధి చేసే అవకాశం వచి ్చందని మరియు మండలానికి కృజ్ఞత చూపే అవకాశం ఇచ్చినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అవుకు పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన తెలిపారు. నూతనంగా నిర్మించ బోయే సిసి రోడ్లను రూ.60 లక్షల అంచనా వ్యయంతో మొదటి దశగా రూ.30 లక్షలతో పనులు చేపట్టి శరవేగంగా పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. రెండవ దశలో రూ.30 లక్షలతో సిసి రోడ్లను పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిని సందర్శించి అక్కడ రోగుల వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల గురించి ఆయన ఆరాతీశారు. అనంతరం ఎంపీడిఓ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి మండల సర్వసభ్య సమావేశాని ్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్నిశాఖల అధికారులు హాజరయి స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ది కార్యక్రమాలు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శులు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు కాట్‌రెడ్డి మల్లిఖార్జునరెడ్డి, ఉగ్రసేనా రెడ్డి, తిక్కన్న, శేషుడు, మిద్దె ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెలుగు పూల జావళి..దీపావళి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నరకుని పీడ వదిలిందని ఆనంద పరవశులైన భూలోక వాసులు ఆ మిగిలిన రాత్రి భాగంలో, మరుసటి దినమున దీపాలు అమర్చి పండుగగా జరుపుకున్నారు..ఆ రెండు రోజులు నరక చతుర్దశి, దీపావళి అమావాస్యలుగా ప్రసిద్ది పొందాయి.. ఈ రెండు రోజులు ప్రజలు ప్రతియేటా పండుగ చేసుకుంటున్నారు..

**లక్ష్మీపూజ విశిష్టత:** మహిళామణులంతా అశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిస్తారు.. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానం చేసి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు.. పైగా ఈ దీపావళి శరదృతువులో రావడం ఓ విశేషం. ఈ రుతువులో వాతావరణం చాలా చల్లగా ఆహ్లాదకరంగా ఉండడంతో పాటు మంచు కురుస్తూ ఉంటుంది..అందుకే దీపాల పండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మి పూజను జరుపుకోవాడానికి ఓ విశిష్టత ఉంది..పూర్వం దుర్వాస మహర్షి ఒక సారి దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు..ఇంద్రుడు దానిని తిరస్కర భావంతో తన వద్దనున్న ఐరావతం అనే ఏనుగు మెడలో వేస్తాడు..అయితే అది ఈ హారాన్ని కాలుతో తొక్కెస్తుంది..అది చూచిన దుర్వాస మహర్షి ఆగ్రహించి దేవేంద్రుని శపిస్తాడు..ఈ కారణంగా దేవేంద్రుడు రాజ్యంను కోల్పోతాడు, వెంటనే శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈయన పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతి వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు..దానిని పాటించిన దేవేంద్రుడు లక్ష్మిదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధి పత్యాన్ని సర్వ సంపదలు పొందాడని పురాణాలు చెబుతున్నాయి..శ్రీహరి చెంతనే ఉన్న లక్ష్మిదేవిని ఇంద్రుడు చూసి తల్లీ..నీవు కేవలం శ్రీహరి చెంతనే ఉండటం న్యాయమా నీభక్తులను కరుణించవా అని కోరడంతో లక్ష్మిదేవిని త్రికరణశుద్ధిగా ఆరాధించే భక్తులకు వారివారి అభీష్టాల మేరకు విజయాన్ని కోరే వారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మిగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా ప్రసన్నమవుతానని చెప్పడం జరిగింది..అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించే వారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం..

## భారతీయుల ఐకమత్యంగా ఉండాలి



**బనగానపల్లె, అక్టోబర్30, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.లలిత మాట్లాడుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించామన్నారు. అలాగే సర్దార్ వల్లాభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. జాతీయోద్యమంలో పాల్గొని బ్రిటిష్‌వారిని ఎదిరించి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారని, గాంధీజీతో కలిసి కూడా బార్డోలి సత్యాగ్రహాలు నిర్వహించి బిరుదులు పొందారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ ఉపప్రధానికి గృహశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారు. ఇండియాలో ఐదు వందల సంస్థాలను విలీనం చేసిన ఘనత పటేల్‌కే దక్కుతుందని ఆమె తెలిపారు. మన ఊహల్లో కాదు మన హృదయాల్లో కూడా భారతదేశం ఒకటే కావాలని ఆమె తెలిపారు. జాతీయ సేవా పథకం అధికారిణి కౌసల్యదేవి మాట్లాడుతూ పటేల్ జన్మదినోత్సవం అక్టోబర్ 31న జాతీయ ఏక్తా దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. పటేల్ ఆశయాలైన భిన న్నత్వంలో ఏకత్వం, దేశభక్తి, జాతీయ సమైఖ్యత ప్రతి పౌరుడు కలిగి ఉండాలని ఆమె కోరారు. డాక్టర్ కె.బడేసాహెబ్ మాట్లాడుతూ భారతదేశ బిస్మార్క్‌గా పేరుగాంచి హైదరాబాద్, జమ్ముకాశ్మీర్, జునాఘడ్ సంస్థాలను భారత్‌లో కలిపి భారతదేశాన్ని ఐక్యత చేశారన్నారు. దేశంలో మన మధ్య ఉన్న అన్ని బేధాలను తొలగించుకుని ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్ గౌస్ జె.వసుంధరమ, సుధాకర్‌రెడ్డి, నాగరాజారెడ్డి, రవికుమార్,రిషిస్మరుడు, చంద్రకళ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాగంటి ఆలయానికి క్యారీబ్యాగ్‌ల వితరణ

**బనగానపల్లెరూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి బనగానపల్లె బ్రాంచ్ కెనరా బ్యాంకు వారు క్యారీబ్యాగ్‌లను ఆలయ కార్య ్యనిర్వహణాధికారి బి.చంద్రుడుకు బుధవారం అందజేశారు. బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్య ్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ది రిటైల్ మండిమర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జక్కా శ్రావణ్

**- ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన టంగుటూరి శీనయ్య**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త:** ది రిటైల్ మండిమర్చంట్స్ అసోసియేషన్ బనగానపల్లె మండల అధ్యక్షులుగా జక్కా శ్రావణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడానికి టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్య క్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సహకారంతో వారి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ రాష్ట్ర రోడ్ల, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో మండి మర్చంట్స్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే ది రిటైల్ మండి మర్చంట్స్ భవన నిర్మాణానికి స్థలం రావడానికి సహకరించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డికి, వారి సోదరుడు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. అదే విధంగా సహాయం చేసిన వారిని గుర్తు పెట్టుకోవాలని తాను వ్యక్తిగతంగా బీసీ జనార్ధన్‌రెడ్డి అభివృద్ధికి పాటుపడుతున్నన్నారు. తదనంతరం కాసుల జంగంశెట్టి, జక్కా నాగరాజు, శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం, మురళీ, ఈ.ఆర్.సురేష్, ఆయిల్ రమణ, ఆకుల రమణ తదితరులు మాట్లాడుతూ ది రిటైల్ మండి మర్చంట్స్ అసోసియేషన్ అభివృద్ధికి బీసీ కుటుంబ సభ్యులు చేసిన మేలు మరువలేనిదన్నారు. అలాగే మండి మర్చంట్ అసోసియేషన్‌కు స్థలాని న్ని కేటాయించి దాని నిర్మాణానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో బీసీ కుటుంబ సభ్యుల సహకారంతో మండి మర్చంట్ అసోసియేషన్ అభివృద్ధికి బీసీ కుటుంబ సభ్యులు, టంగుటూరి శీనయ్య మరింత తోడ్పాటునందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ది రిటైల్ మండి మర్చంట్ అసోయేషన్ సభ్యులు, క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవికుమార్, సె క్రటరీ సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో మెరిసిన హోళగుంద ఆణిముత్యం

**హోళగుంద, అక్టోబర్30, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ఎస్.ఎస్.సందేశ్ పిసి అండ్ పిఎన్‌డిటీ యాక్ట్ ఏసిటి(సేవ్ ద గర్ల్స్ చైల్డ్) జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి హోళగుంద ఎస్.ఎస్.సందేశ్‌కు వచ్చిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ఎస్.ఎస్.సందేశ్ అనే పదవ తరగతి విద్యార్థికి ఆదోని సబ్‌కలెక్టర్ భరద్వాజ్ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికెట్, రూ.5వేలు నగదును అందజేశారు. ఇలాగే ప్రతిఒక్క విద్యార్థి గ్రామస్థాయి నుండి రా ష్ట్రస్థాయికి ఎదిగి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని వారు తెలిపారు. మెమెంటో అందుకున్న విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు నజీర్ అహమ్మద్, విద్యా కమిటీ చైర్మన్ ద్వారకానాథ్ అలాగే కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## రోడ్డును ఆక్రమించుకున్న తలారి కుటుంబ సభ్యులు

**హోళగుంద, అక్టోబర్30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని మేజర్ గ్రామ పంచాయతీ నందు సర్వే నంబర్ 382/ఏ ఎస్సీ కాలనీలో ప్రభుత్వం పేదలకు పంచిన లేఔట్ ప్లాట్ల మధ్య ఉన్న రోడ్డును తలారి కుటుంబ సభ్యులు పర్మినెంట్ ఇంజక్షన్ కోరుతూ కోర్టుకు వెళ్లారని ప్రభుత్వం లేఔట్ నందు చూపిన విధంగా రస్తాను గుర్తించి హద్దులను చూపించి కోర్టుకు నివేదించడానికి రిపోర్టును ఇవ్వాలంటూ ఆ కాలనీవాసులు, దేవదాశి మహిళలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయాన్ని చుట్టుముట్టి డిప్యూటీ తహసీల్దార్ నిజామొద్దీన్‌కు వినతిపత్రం అందించారు. అనంతర ఎస్సీ కాలనీ సమస్యలను డిప్యూటీ తహసీల్దార్ నిజామొద్దీన్‌కు వివరించారు. ఎస్సీ కాలనీలో తిరగడానికి అనుకూలంగా ఉన్న రస్తాని హోళగుంద తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న నరసమ్మ కుటుంబ సభ్యులు రోడ్డు మధ్యలో కట్టెలునాటి రోడ్డు తమదేనని కాలనీవాసులతో వాగ్వివాదానికి దిగారు. రస్తాకు అడ్డంగా కట్టెలునాటి రాళ్లు, గరుసు వేసి రోడ్డును మూసివేసి కబ్జాచేసే ప్రయత్నం చేసే ప్రయత్నం చేస్తున్నరన్నారు. దీని పై గతంలో తహసీల్దార్ కార్యాలయం, రోడ్డు పై ధర్నా, రాస్తారోకో చేపట్టడం జరిగిందన్నారు. అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సర్ది చెప్పడంతో ధర్నాను విరమించి కొద్దిపాటి రస్తాలో తిరుగుతున్నామని ప్రస్తుతం పూర్తిగా ఆక్రమించే దురుద్దేశ్యంతో వారు ప్లాట్‌లోకి అక్రమంగా, దౌర్జన్యంతో ప్రవేశిస్తున్నట్లు కోర్టు వారిని తప్పుదోవ పట్టిస్తూ రోడ్డును ప్లాట్‌గా చూపించి పర్మినెంట్ ఇంజక్షన్ కోరారని దీని వల్ల పలువురికి కోర్టు నుండి సమన్లు వచ్చాయని తెలిపారు. దీని పై జిల్లా రెవెన్యూ అధికారులు, డివిజన్‌స్థాయి అధికారులు, మండలస్థాయి అధికారులు విచారణ చేపట్టి ఎస్సీ కాలనీవాసులకు న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో తహసీల్దార్ కార్యాలయం, రోడ్డు పై బైఠాయిస్తాని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, నాయకులు కన్నారావు, సినిమా మంగన్న, మృత్యుంజయ, వార్డుమెంబర్ వీరేష్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల తరలింపునకు చర్యలు

**బనగానపల్లె, అక్టోబర్30, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతున్న ఆవుల తరలింపునకు మేజర్ గ్రామ పంచాయతీ ఈవో, ఈవోఆర్డీ బొమ్మిరెడ్డి సతీష్ కుమార్‌రెడ్డి చర్యలు చేపట్టారు. సతీష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ఆవుల యజమానులకు మీ ఆవులను తమ ఆధీనంలో ఉంచుకోవాలని చాలా సార్లు చెప్పడం జరిగిందన్నారు. అయినాను మీ ఆవులను రోడ్ల మీదకు వదిలి ట్రాఫిక్ అంతరాయం కలిగేలా చేస్తున్నరన్నారు. కొన్ని ఆవులను గోశాలకు తరలించడం జరిగింద న్నారు. ఇప్పకైనా మీ ఆవులను మీ ఇళ్లవద్దే ఉంచుకోవాలని రోడ్డు మీద ఏ ఒక్క ఆవు కనిపించినా గోశాలకు గ్రామ పంచాయతీ సిబ్బంది తరలిస్తారని ఆయన చెప్పారు. రోడ్డు మీద ఏ ఒక్క ఆవు కనిపించనంత వరకు ఈ చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు. పట్టణంలో సుమారు 100కు పైగా ఆవులు వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారాయని ఆయన తెలిపారు. చెత్త కుండీల వద్ద, ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్న ఆవులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో చాలాసార్లు ఆవుల యజమానులను హెచ్చరించినప్పటికి ప్రత్యక్ష చర్యలకు పూనుకోకపోవడంతో వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ఇక పై ఉపేక్షేంచేదిలేదని ఆవులను గోశాలకు తరలిస్తామన్నారు.

## కాస్మోటిక్ క్లబ్‌ను మూసివేయండి

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**- కాస్మోటిక్ క్లబ్‌ను మూసివేయించకపోతే ఎస్పీ, ఐజీలను కలుస్తా**

**ఆలూరు రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త:** ఆలూరు కాస్మోటిక్ క్లబ్‌లో సభ్యత్వం ఉన్న సీనియర్ సిటిజన్స్‌కు అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రమే గతంలో అందులో అవకాశం ఉండేదని అయితే 2014 వరకు అందులో మద్యం, పేకాటతోపాటు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేవారు కాదని ఉదయం న్యూస్ పేపర్ చదివి, క్యారమ్స్, చెస్ ఆడేవారమని అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్లబ్ మూసివేయడం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీనియర్ సిటిజన్స్ మరియు సభ్యత్వం ఉన్న సభ్యులు ఆదేశాల మేరకు కాస్మోటిక్ క్లబ్ రీ ఓపెన్ చేయగా అందులో రాత్రి సమయంలో అమ్మాయిలను పిలుచుకుని వచ్చి ఏసీ రూముల్లో గడుపుతున్నారని అలాగే మద్యం, మాంసాలతో పార్టీలు చేసుకోవడంతోపాటు తోటి సీనియర్ సిటిజన్స్‌కు మరియు సభ్యులకు ఇబ్బంది కలిగిస్తున్నారంటూ ఎస్‌ఐకి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అయితే ఈ ఆదివారం కాస్మోటిక్ క్లబ్ ఎన్నికలు నిర్వహిస్తామని అయితే సభ్యులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రాజకీయాల ప్రోద్భలంతో నిర్వహిస్తామంటే ఒప్పుకునేదేలేదని అలా నిర్వహిస్తే రా ష్ట్ర అధ్యక్షులకు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు.

## ఇంగలదహాల్ హైస్కూల్‌ను కాంప్లెక్స్‌గా కొనసాగించండి

**- మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి జి.చంద్రన్న**

**హోళగుంద, అక్టోబర్30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇంగలదహాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాదాపు 1964సంవత్సరం నుండి పాఠశాల ఏర్పడిందని మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, టీడీపీ సీనియర్ నాయకులు జి.చంద్రన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి మంచి భవిష్యత్తును ఇచ్చిన ఈ పాఠశాలకు చరిత్ర కలిగిన పాఠశాల అని ఆనాటి నుండి నేటి వరకు పాఠశాలకు కాంప్లెక్స్ ఇవ్వడం జరిగిందన్నారు. స్కూల్ కాంప్లెక్స్ వచ్చినప్పటి నుండి కూడా ఇప్పటి వరకు అన్ని మౌలిక వసతులు, 7.69ఎకరాల స్థలం ఉందని ఇందులో ప్రహరి గోడ నిర్మాణానికై పిల్లర్లు కూడా వేయడం జరిగిందన్నారు. క్రీడా స్థలం, బాలుర వసతి గృహం, 20 మంది విద్యాబోధన సిబ్బంది, స్కూల్ కాంప్లెక్స్‌కు సంబంధించిన తొమ్మిది స్కూళ్లతో పక్కన గ్రామాలకు మంచి పేరు కలిగిన ఈ స్కూల్‌కు కాంప్లెక్ స్‌ను తీసివేయాలన్న ఆలోచన మంచిదికాదన్నారు. ఈ స్కూల్ కాంప్లెక్ స్‌ను తీసివేయడానికి ఎంఈవో కుట్ర కూడా ఇందులో ఉందని ఒకవేళ స్కూల్ కాంప్లెక్స్ తీసివేస్తే ఆ స్కూల్‌కు సంబంధించిన తొమ్మిది గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. కాంప్లెక్స్‌ను తొలగించాలన్న ఆలోచన విరమించుకోవాలని లేనియెడల భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## బస్టాండ్ పక్కన ఉన్న అక్రమ కట్టడాలను తొలగించండి

**- ఎంపిడివోకు వినతిపత్రం అందజేసిన గెజ్జహళ్లి గ్రామస్థులు**

**హోళగుంద, అక్టోబర్30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గెజ్జహళ్లి గ్రామంలో బస్టాండ్ అక్రమ కట్టడాలను తొలగించాలని గెజ్జహళ్లి గ్రామస్థులు ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెజ్జహళ్లి గ్రామ బస్టాండ్ చిన్నదిగా ఉండడం వల్ల బస్టాండ్ పక్కలో ఒక కులానికి సంబంధించి వారు విగ్రహ ప్రతిష్ఠను చేసేందుకు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నరన్నారు. ఈ విధమైన అక్రమ నిర్మాణం వల్ల గ్రామంలో కులమతాలకు సంబంధించి విగ్రహాలు, బోర్డు లాంటి నిర్మాణాలు చేపట్టడం వల్ల కులమతాల్లో వర్గపోరు ఏర్పడుతుందని గెజ్జహళ్లి గ్రామస్థులు అంటున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే జారీ చేయబడిన జీవో ఎంఎస్ నంబర్ 18 ఆర్‌అండ్‌బి 18/02/2013 ప్రకారం పబ్లిక్ రోడ్డు పక్కన ఏ విధమైన విగ్రహాల ఏర్పాటు చేయుటకు, నిర్మాణం చేపట్టేందుకు అనుమతి ఇవ్వరాదని ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎంపిడివో అనుమతి ఇవ్వరాదని, అనుమతి ఇచ్చినయెడల అన్ని కులమతాలకు వర్గపోరు ఏర్పడి ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కులమతాలుగా వీడిపోయి ఘర్షణ వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని గెజ్జహళ్లి గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకుని పబ్లిక్ రోడ్డులో ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేయకుండా ఉండేవిధంగా ఆదేశాలు జారీ చేసి జరుగుతున్న నిర్మాణాలను ఆపించాలని వారు కోరారు. దస్తగిరి, గోపాల్‌శెట్టి, శివలింగ, మల్లయ్య, రాము, శేఖర్, భీమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంటల సాగులో రైతులు సలహాలు పాటించాలి

**- మండల వ్యవసాయ అధికారి శివశంకర్**

**హాలహర్వి, అక్టోబర్30, ప్రభాతవార్త;** పంటల సాగులో రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలను పాటించలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ సూచించారు. బుధవారం మండలంలోని మెదేహాల్, కామినహాల్ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు ముందు భూసార పరీక్షలు నిర్వహించాలని రైతులకు సూచించారు. భూసార రీక్షలు చేయించుకోవడం వల్ల ఏ పంట సాగు చేయాలో తెలుస్తుందన్నారు. అలాగే పంటలకు చీడపీడల తెగుళ్ల నివారించేందుకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో కూడా రతులకు తెలుస్తుందన్నారు. అంతేగాకుండా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న పంటలకు మాత్రమే పంటల బీమా, పంట నష్టపరిహారం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమై శ్రీశ్రీ హజరత్ దస్తగిరయ్య స్వాములు ఉరుసు ఉత్సవాలు

**కోడుమూరు,అక్టోబర్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణ సమీపంలో కొండపై వెలసిన శ్రీశ్రీ హజరత్ దస్తగిరయ్య స్వాములు,శ్రీశ్రీ గోకారమయ్యల స్వాముల ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 29న గంధంతో ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఉత్సవ నిర్వాహక కమిటి సభ్యులు గంగాధర్ నాయుడు తెలిపారు. 30న బుధవారం ఉరుసు ఉత్సవాలు, 31న స్వాముల కిస్తీ ఉత్సవాలు జరుగనున్నాయి. మూడు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలు కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాల సందర్భంగా దర్గాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే గాక అందమైన విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణలు చేశారు. శ్రీ స్వాముల ఉత్సవాలకు పట్టణ ప్రజలు భారీగా తరలివస్తున్నారు. మూడు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను చేపట్టుతున్నారు.

## 12 మంది పేకాటి రాయుళ్లు అరెస్టు

**నంద్యాల,అక్టోబర్ 30,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా పాణ్యం మండల పరిదిలోని తొగర్చెడు గ్రామంలో 12మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్దనుండి రూ 120320 స్వాదీనము చేసుకున్నట్టు పాణ్యం పోలీసులు తెలిపారు. నంద్యాల జిల్లా యస్‌పి అదిరాజ్ సింగ్ , అదనపు యస్‌పి యుంగదర్ బాబు అదేశాల మేరకు పాణ్యం సర్కికల ఇన్స్పెక్టరు కిరణ్ యస్ఐ నరేంద్ర మరిమయు సిబ్బందికి రాబడిన సమాచారము మేరకుతోగరె ్చడు గ్రామం సరిహద్దులో పొలాల్లో పేకాట అడుతున న్నరనే సమాచారము రావడముతో దాడులు చేవామన్నారు.దాడులో సద్దాం, ఈరన్న, ఏసుదాసు, బాలవుశేని, మరియు 8మందిని అరెస్టు చేసి వారి వద్దనుండి రూ 120320నగదు, 11సెల్ పోన్‌లు 6మోటరు బైకులు స్వాదీనము చేసుకున్నట్లు చెప్పారు.

## ఉపాధి పనుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ

**దేవనకొండ,అక్టోబరు 30,ప్రభాతవార్త**

మండలంలోని పి కోటకొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలు జరిగినట్లు ఆ గ్రామానికి చెందిన చిన్నముని,పెద్దముని,మరికొంతమంది గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయడంతో బుధవారం జిల్లా విజిలెన్స్ అధికారి లోకేశ్వర్,ఉపాధి హామీ పథకం ఏపిడి పక్కీరప్ప, ఏపిఓ కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో ఆ గ్రామంలో పర్యటించారు. గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులు, పండ్లతోటల పెంపకాన్ని పరిశీలించారు. గతంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులు ఏ విధంగా జరిగాయి ,పనుల గుర్తింపు,కూలీలకు అందించిన వేతనాలు తదితర అంశాలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు.

## విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వీడాలి




**కొత్తపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడి మండలంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, సంక్షేమ వసతి గృహాల మైనర్ రిపేర్లు చేయించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓపెన్ చేసి అడ్మిషన్లు చేయాలని కళాశాలలో, పాఠశాలలో ఖాళీ పోస్టులు భర్తీచేయాలని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్‌కుమార్, జిల్లా నాయకులు సాయి ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ 300 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా గోకవరం హైస్కూల్‌కు కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెదురుపాడు ఎంపీపీ స్కూల్‌కు సిమెంటు వేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకుంటానని యువగళం పాదయాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి హామి ఇచ్చారన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామిల ఉసేలేదన్నారు. తల్లికి వందనం, పూర్తి ఫీజు రీయింబర్ స్మెంట్‌పై ఇచ్చిన హామిల అమలులో స్పష్టత లేదన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన నిధులు రూ.3,480 కోట్లు పెండింగ్‌లో ఉంచిందన్నారు. దీని వల్ల చదువులు పూర్తిచేసిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారన్నారు. అప్పులు చేసి కళాశాల నుండి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారన్నారు. ఏ ప్రభుత్వమైనా బకాయిలు ఉంచితే నూతన ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని జిఓ నం.77 అమలుతో ప్రైవేట్ ఎయిడెడ్ విద్యాసంస్థలో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్ స్మెంటు నిలిపివేసిందని ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థుల ఫీజులు కట్టి చదవలేక చదువుకు దూరమయ్యారని తెలిపారు.కాస్మోటిక్ నాలుగు నెలలు, మెస్ బిల్లులు సైతం నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం హాస్టల్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యా ్యరంగ సమస్యలన్ని పరిష్కరించాలని మండల తహశీల్దార్ కార్యాలయం నందు ధర్నాచేసి జూనియర్ అసిస్టెంట్ సాయికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినితిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అంజి, బాబు, కిరణ్, బాలాజీ, దిలిఫ్ మూడువందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సూపరింటెండెంట్‌కు వెల్లువలా అభినందనలు



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు తీసుకున్న డా.వెంకటేశ్వర్లుకు అభినందనలు వెల్లువిరుస్తున్నాయి. సూపరింటెండెంట్‌కు పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, రాజకీయ నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర ్భంగా నూతన సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నా దృష్టికి కొన్ని సమస్యలు తీసుకువచ్చారు వాటికి త్వరలో కార్యచరణ రూపొందించి వీలైనంత వాటికి పరిష్కరిస్తానని వారికి హామి ఇచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించి ప్రతి ఒక్కరు వారి యొక్క విధులను ఆచరించి సక్రమంగా నిర్వహించాలని వారికి సూచించారు. ఆసుపత్రిలో త్వరలో యాక్షన్‌ప్లాన్ రూపొందించి పలు విభాగాలకు ఆకస్మిక తనిఖీ చేస్తాను అన్నారు. ఆసుపత్రిలో అన్నివిభాగాలకు సంబంధించి ప్రపోజల్స్ తీసుకొని ఆయా విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరలో చేయనున్నట్లు తెలిపారు.

## గ్రామ సభలతో భూ సమస్యలకు పరిష్కారం

**బండిఆత్మకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** గ్రామ సభల ద్వారా భూ సమస్యలు పరిష్కరించేందుకు వీలు ఉంటుందని తహశీల్దార్ దోని అల్ ఫ్రెడ్ అన్నారు. బుధవారం మండలంలోని పార్నపల్లె గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భూ సమస్యలపై రైతుల నుంచి 145 ఫిర్యాదులు అందాయని తెలిపారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. గతంలో జరిగిన భూ సర్వే తప్పిదాలను ఈగ్రామ సభల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ గురునాథ్, ఆత్మకూరు డివిజన్ సర్వే ఇన్‌స్పెక్టర్ రవీంద్రపాల్, మండల సర్వేయర్ పర్విన్, వీఆర్వో అబ్దుల్ కలాం, టిడిపి నాయకులు మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, సర్వేయర్ రహిమాన్, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి సిబ్బందితో సమీక్ష సమావేశం

**బండిఆత్మకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మండలంలోని ఎంపీడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడిఓ దస్తగిరి, ఏపీఓ వసుధ ఆధ్వర్యంలో ఉపాధిహామి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఉపాధి హామి పనుల కల్పిన హార్టికల్చర్ అవెన్యూప్లాంటేషన్, హౌసింగ్ 90 రోజులు పనిదినాలు భూవన్ అప్లికేషన్ నందు పనుల క్యాప్చిర్‌చేయుట మొదలైన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్లాంటేషన్ సూపర్‌వైజర్ వెంకటసుబ్బయ్య, టెక్నికల్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ అపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఉల్లిరైతు కొరకు రైతు సంఘం నాయకుల రాస్తారోకో

**కర్నూలు అర్బన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఉల్లిరైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర ఇవ్వాలని, వ్యాపారస్థుల సిండికేట్‌ను అరికట్టాలని ఏపీ రైతు సంఘం అధ్వర్యంలో కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఉల్లిరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యాపారస్థుల సిండికేట్ అరికట్టాలని మార్కెట్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సుందరయ్య సర్కిల్‌లో ఉల్లి రైతులతో కలిసి ఉల్లిపంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, వ్యాపారస్థుల సిండికేట్ అరికట్టాలని, ఉల్లి రైతుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరీ నసించాలని, జాయింట్ కలెక్టరు వెంటనే జోక్యం చేసుకోవాలని గిట్టుబాటు ధర ఇచ్చేవరకు పోరాడుతామని పెద్ద ఎత్తున నినదించారు. ఈరాస్తారోకో కారణంగా కొత్త బస్టాండ్ నుంచి ఈద్గా వరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దాదాపు గంట సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈకార్యక్రమంలో నాయకులు ఎం రాజశేఖర్,టి రాముడు, గురుశేఖర్, అబ్దుల్లా, రంగప్ప, వి వెంకటేశ్వర్లు, ఉశేన్ బాషా, సుధాకర్, జి శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కీలకమైన మొక్కల నిర్మాణాలకు రాషిన్‌బాన్

**కర్నూలు విద్య, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** కీలకమైన మొక్కల నిర్మాణాలు, పూత సమయంలో రైతులకు భరోసా అందిస్తున్నది ఒకే ఒకటి గోద్రేజ్ రాషిన్‌బాన్ అని జీఏవీఎల్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఈఓ ఎన్ కె రాజవేలు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరపసాగులో కీలకమైన ఆర్థిక భాగమైనందున మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకమన్నారు. లకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేసమయంలో భూసారం కోల్పోకుండా (అబియోటిక్) చూసుకోవాలి. పురుగు మందుల అవాస్త్రీయ కలయికలు పంటలను మరియు పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. రాజవేలు మాట్లాడుతూ మిరప రైతు విజయాన్ని నిర్వచించేది పుల్వాలు, మీ మిరప పువ్వులను రాషిన్‌బాన్‌తో రక్షించుకోవడం చాల ముఖ్యం. సమగ్రమైన రక్షణ అందిస్తుండడం వల్ల మిరప మొక్కలు పూత దశకు చెరుకున్నప్పుడు వినియోగానికి ఇది ప్రత్యేక సిఫారసు చేయబడింది. ఇప్పటికే ఉన్న గ్రాసియా మరియు హనాబీ ఉత్పత్తుల పోర్ట్‌పోలియోతో పాటు రాషిన్‌బాన్ ను కూడ జోడించడం ద్వారా మిరప పంట మొత్తం వాల్యూ చైన్‌లో రక్షణ అందించగలుగుతాం అన్నారు. మిరప పువ్వులు రక్షించడం ద్వారా మిరప రైతులు ఆరోగ్యకరమైన మరియు చీడపీడలు లేని పంటలు మెరుగైన దిగుబడులు ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చు తద్వారా ప్రముఖ మిరప ఎగుమతిదారుగా భారతదేశ స్థానాన్ని నిలబెట్టుకోవచ్చన్నారు.

## బోగోలులో రీసర్వే ప్రాజెక్టుపై గ్రామసభ




**వెల్దుర్తి,అక్టోబర్30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోగోలు గ్రామంలో గ్రామసర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం రీసర్వే ప్రాజెక్టుపై గ్రామసభ నిర్వహించారు. మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ ఆధ్వర్యంలో రీసర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారంకై రైతులతో గ్రామసభ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామసభలను ఏర్పాటుచేసిందన్నారు.భూ సమస్యల పరిష్కారం కోరుతూ కొందరు రైతులు వినతలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్,మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి,వీఆర్వోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవెంకటేశ్వరసద్గురుసాయినాథకేదారేశ్వర సన్నిధిలో అయ్యప్ప మాలాధారణ

**వెల్దుర్తి,అక్టోబర్30,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరసద్గురుసాయినాథకేదారేశ్వర స్వామి ఆలయంలో నవంబర్2న అయ్యప్పస్వామి మాలాధారణ కార్యక్రమం నిర్వహిసు ్తన ్నట్లు ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప ఆలయంలో అయ్యప్పస్వామి మాలాధారణ,ఇరుముడి,హారతి కార్యక్రమం ఉంటుందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంతో పాటు శబరిమలకు వెళ్లే భక్తులకు బస్సు సౌకర్యం ఏర్పాటుచేయబడుతుందన్నారు.

## శాస్త్రీయత లేని కరువు మండలాల ప్రకటన

**దేవనకొండ,అక్టోబరు 30,ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో ఏమాత్రం శాస్త్రీయత లేదని కరువు వలన నష్టపోయిన మండలాలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్,మండల కమిటీ సభ్యులు అశోక్,యూసుఫ్ భాషలు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకుని కరువు మండలాల జాబితా రూపొందించిందని దీంతో కరువు వలన బాగా నష్టపోయిన మండలాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అధికారులు వాస్తవాలు గమనిచి కరువు ప్రాంత కరువు మండలాలు ప్రకటించాలని కోరారు. అలాగే దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ ఓంకారసిద్దేశ్వరస్వామి ఆలయ హుండి లెక్కింపు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

మండలంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన శ్రీఓంకార సిద్దేశ్వరస్వామి దేవస్థానం ఆలయ హుండి లెక్కింపు బుధవారం నిర్వహించారు. హుండి లెక్కింపు ఈఓ నాగప్రసాద్, పర్యవేక్షణ అధికారి గోపి ఆధ్వర్యంలో హుండి లెక్కించారు. 8 నెలలుగా ఆలయాన్ని సందర్శించిన భక్తులు వేసిన కానుకలపరంగా హుండి ఆదాయం రూ.2,27,476లు వచ్చినట్లు ఈఓ నాగప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు మల్లిఖార్జున, పిట్టం ప్రతాప్‌రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, ఉమామహేశ్వరసేవా మహిళా మండలి సభ్యులు, పోలీస్ సిబ్బంది భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సౌత్ జోన్ చైర్మన్‌గా జె రత్నరాజు



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సౌత్ జోన్ చైర్మన్‌గా జె రత్నరాజు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈనెల 29న ఆయనను చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు ఫౌండర్ ఓంకార్ ప్రకటించారు. ఈసందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ చైర్మన్ జె రత్నరాజు మాట్లాడుతూ "వాయిస్ ఫర్ వాయిస్ లెస్ పిపుల్" అనే నినాదంతో సమస్యలతో ఉన్నవారికి తోడుగా గొంతుకలిపి వారికి న్యాయం జరిగేలా సహాయపడుటకు సిద్దంగా ఉన్నామన్నారు. భారత రాజ్యాంగం నందు పొందు పరిచిన మానవ హక్కులు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అప్పుడే మంచి మానవ సంబంధాలు పెరిగి నైతికంగా అభివృద్ధి చెందుతామని తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సౌత్ జోన్ చైర్మన్‌గా నియమించిన వ్యవస్థాపకులు ఓంకార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రికి మంచిపేరు రావాలి

**: తెదేపా చిరస్థాయిగా నిలిచిపోవాలి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచిపేరు రావాలని, ప్రజల హృదయాల్లో తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలబడాలనేది తన అకాంక్ష అని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలోని రాజావీధి సమీపంలో 21వ వార్డులో ఒన్సరి తిరుపాలుకు మంజూరు అయిన రూ.49వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే జయసూర్య కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ తెదేపా హయాంలో బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నామని, చిన్న రైతులు, రైతు కూలీలకు అరోగ్య పరమైన సమస్యలు తలెత్తితే వారి చికిత్సల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఏర్పాటు చేసి అర్థిక చేయూత నందిస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ గురించి చాలా మందికి అవగాహన లేదని, నియోజక వర్గంలోని ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ఏవిధంగా పొందాలనే విషయాలను తాను తెలియజేస్తున్నానన్నారు. అందులో భాగంగానే 21వ వార్డులోని తిరుపాలు ఇంటికి వచ్చి సంబంధిత చెక్కును అందజేశానన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందిన ఒన్సరి తిరుపాలు మాట్లాడుతూ పొలం పనులు చేసుకునే తనకు అనారోగ్య సమస్య తలెత్తడంతో చికిత్స నిమిత్తం ప్రైవేట్ అసుపత్రులకు వెళ్తే వేల రూపాయలు అవుతాయని చెప్పడంతో తాను నంద్యాల తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలను కలిసి సమస్య విన్నవించానన్నారు. వెంటనే వారు తనకు చికిత్సల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.49వేల రూపాయల చెక్కును అందించారన్నారు. ప్రభుత్వం నుంచి ఇలాంటి అర్థిక సాయం వస్తుందని ఎప్పుడూ ఊహించలేదని, తనకు సరైన సమయంలో అర్థిక సాయం చేసిన తెదేపాకు రుణపడి ఉంటానన్నారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, రైతుసంఘం అధ్య క్షుడు రవికుమార్, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, లింగమయ్య, ఎస్ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి

**నందికొట్కూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాటం ప్రకాష్ నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్యను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా వారు నియోజకవర్గంలో ని గ్రంధాలయాల అభివృద్దిపై చర్చించారు. గ్రంధాలయానికి సంభంధించిన స్థల వివాదాన్ని పరిష్కారించి త్వరలోనే నూతన గ్రంధాలయ నిర్మాణానికి కృషిఇ చేస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రంధాలయాలకు కూడా స్థలం కేటాయించి నూతన భవనాల ఏర్పాటు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అలాగే గ్రంధాలయాల పన్ను బకాయిలు చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని నరుద్యోగ యువతకి అన్ని పోటీ పరీక్షలకు చదువుకునేలా సదుపాయాలు కల్పించుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక గ్రంధాలయాధికారి ఎం.మురళీధర్, వివిధ మండలాల గ్రంధాలయ అధికారులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వృద్దుడు ఆత్మహత్య

**మంత్రాలయం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని కొత్త రాంపురం గ్రామంలో జీవితంపై విరక్తిచెంది ఓ వృద్దుడు ఆత మ్మహత్యకు పాల్పడినట్లు మాధవరం హెడ్‌కానిస్టేబుల్ వీరేష్ బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గ్రామానికిచెందిన మాదిగ మార్కు(60) అనే వృద్దుడు గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. కాళ్ళు,చేతులు పనిచేయకపోవడంతో ఇంటిలోనే ఉండేవారన్నారు. అయితే ఒంటరి జీవితం భరించలేక ఈనెల 27వ తారీఖున తమ ఇంటిలో ఎవరూ లేనిసమయంలో ఇంటికి ఉన్న కిటికీకి విద్యుత్‌వైర్‌తో ఉరివేసుకున్నట్లు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. అయితే చికిత్స పొ ందుతూ కోలుకోలేక బుధవారం వృద్దుడు మృతిచెందినట్లు స్పష్టం చేశారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నవంబర్ 26 భారతరాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని అందుకు అనుగుణంగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్‌పాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు డి రామశేషయ్య, జిల్లా అధ్యక్షులు జి భాస్కర్‌లు మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారతరాజ్యాంగమని ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేడ్కర్ గొప్పతనాన్ని భారత రాజ్యాంగ గొప్పతనాన్ని నేటి తరం విద్యార్థులకు తెలిసే విధంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించాలని ప్రతి పాఠశాలకు "భారత రాజ్యాంగ పీఠికను" అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి నందీశ్వరుడు, జిల్లా కార్యదర్శి గంగాధర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు బి సుధాకర్‌లు పాల్గొన్నారు.

## మద్దికెర మోడల్ స్కూల్ విద్యార్థులు పారిశ్రామిక సందర్శన

**మద్దికెర, అక్టోబరు 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని ఏపి మోడల్ స్కూల్ నందు 9,10 తరగతి, ఇంటర్ చదువుతున్న ఐటి మరియు అగ్రికల్చర్ విద్యార్థులను పారిశ్రామిక సందర్శనకు ప్రిన్సిపల్ సవిత గ్రామంలో ఉన్న పారిశ్రామిక వాడలను విద్యార్థులకు చూపించి వాటి యొక్క విధి విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. మొదటగా గ్రామంలో ఉన్న కెనరా బ్యాంక్‌ను సందర్శించిన విద్యార్థులు బ్యాంకు ఖాతా ఎలా నమోదు చేసుకోవాలి, నకిలీ నోట్లను ఎలా గుర్తించాలి అని బ్యాంక్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వ పథకాలను సచివాలయ సిబ్బంది ఏ విధంగా ప్రజలకు అందచేస్తున్నారు అని సచివాలయ సిబ్బందిని విద్యార్థులు అడిగి వారి యొక్క అనుమానాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ బాబు, కార్తీక్ పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్30 , ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)బుదువారంనాడు శ్రీనివాస భజన బృందం వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం శివమయం, కరుణించరా శంకరా, శివశివశంకరా, శంభోశంభో, లింగాష్టకం, ఓంకార రూపిణి మొదలైన భజన గీతాలను పత్తి ప్రమీలరాణి, కొండా ధనలక్ష్మి దుర్గారాణి, సరిత, పదా మ్మవతి, అనురాధ, భద్రకాళి, సత్యవతి, స్వాతి అరుణదేవి, రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు అలాపించారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సం ప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## సౌత్‌జోన్, జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన కేశవరెడ్డి విద్యార్థులు

**నంద్యాల హాస్పిటల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** 4వ రాష్ట్ర సీనియర్ మరియు 2వ రాష్ట్ర సబ్ జూనియర్ కాడేట్, జూనియర్, సీనియర్ చాంఫియన్‌షిప్ అక్టోబర్ 26, 27 తేదిల్లో తెనాలిలో నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొనగా నంద్యాలలోని టెక్కె బ్రాంచికి చెందిన కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు బాలుర జూనియర్ అండర్-46 కేటగిరి లో వెంకటసాయి లోహిత్, బాలుర సబ్ జూనియర్ అండర్-21 కేటగిరిలో దామెరాకుల ప్రజోష్, ఉదయ్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సౌత్‌జోన్ మరియు జాతీయ స్థాయి క్రీడలకు అర్హత సాధించారు. ఇందుకు కృషిచేసిన కోచ్ కె ఆర్ ఉదయ్ (ఎన్ఐఎస్ తైక్వాండో)ని పాఠశాల చైర్మన్ కేశవరెడ్డి అభినందించారు.

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి వినతి

**-ఆళ్లగడ్డ ముస్లీం జేఏసి**



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి ప్రదాత జగత్ ప్రవక్త మహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లాంపై అనుచిత వ్యాఖ్యాలు చేసి హిందూ, ముస్లీంల మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నం చేసిన నరసింహానంద్ సరస్వతిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం ఆళ్లగడ్డ జేఏసి కన్వీనర్ బీరువాల బాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ డిఎస్పీ రవికుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ జేఏసి కనీ ్వనర్ బీరువాల బాష మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లీంల మనోభావాలను దెబ్బతీసేవిధంగా యూపి రాష్టంలోని ఘజియాబాద్‌కు చెందిన మతోన్మాది నరసింహ నందు సరసర్వతి మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం చాల బాధకరం అన్నారు. ఆయనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు డిఎస్పీ రవికుమార్ సానుకూలంగా స్పందిస్తు తప్పకుండా చర్యలు తీసుకునేవిధంగా మావంతు కృషిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ జేఏసి సభ్యులు గౌస్ పీర్, మసిఉల్లా అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నింధితులపై ఎస్సి,ఎస్టి కేసు నమోదు చేయాలి

**:- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ**

**చిప్పగిరి, అక్టోబరు 30, ప్రభాతవార్త**

దళిత ఉమేష్‌పై అగ్రవర్ణాలు విచక్షణ రహితంగా దాడి చేయడం బాధాకరమని, వెంటనే ఉమేష్‌పై దాడిచేసిన వారిని శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ దళిత ఉమేష్‌పై దాడి చేస్తే ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పోలీసు అధికారులు దళిత ఉమేష్‌పై దాడి చేసిన నింధితులను పట్టుకుని ఎస్సి, ఎస్టి కేసు నమోదు చేయాలని, దళిత ఉమేష్‌కు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామన్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన దళిత వర్గానికి చెందిన ఉమేష్ అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన కొందరు బోయ కులస్తులు అకారణంగా కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. దీంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు ఉమేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75ఏళ్లు గడిచినా నేటికీ గ్రామాల్లో దళితులపై దాడులు, అమానుశాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దళితుల కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ యధేచ్ఛగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఉమేష్‌పై దాడికి పాల్పడ్డ నింధితులను గుర్తించి తక్షణమే సదరు నింధితులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసుతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని బాధిత ఉమేష్ కుటుంబానికి ఆయన హామీ ఇచ్చారు. ఉమేష్‌కు న్యాయం జరుగకపోతే ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఉమేష్‌ను పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉచ్చిరంగప్ప, గంగాధర్, మణికంఠ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్30, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్బిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## మద్దికెరలో పూర్వ విద్యార్థులు అపూర్వ కానుక

**మద్దికెర, అక్టోబరు 30, ప్రభాతవార్త**

చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత మేలు చేయాలనే సదుద్దేశ్యంతో 1986-87బ్యాచ్ కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.2.3లక్షలతో పాఠశాల ఆవరణలో మూత్రశాల నిర్మించడానికి ముందుకు రావడంతో గ్రామంలో పలువురు పెద్దలు ప్రశంసిస్తున్నారు. పాఠశాలను ప్రభుత్వ బడ్జెట్ నుండి అభివృద్ది చేసేది కాక మావంతు సహాయంగా మేము చదువుకున్న పాఠశాలకు కొరత ఉన్న మూత్రశాల భవనానిఇ్న నిర్మించడం ఎంతో సంతోషకరంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు.

## యురేనియం తవ్వకాల అనుమతులు నిలిపివేయాలి

**దేవనకొండ, అక్టోబరు 30, ప్రభాతవార్త**

మానవ మనుగడకు ప్రమాదకరంగా మారే యురేనియం తవ్వకాలకు కేంద్రప్రభుత్వ అనుమతులు నిలిపివేయాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు, ఏపి రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కండప్ప, మండల సహాయ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ మండల పార్టీ ఆద్వర్యంలో మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహాశీల్దార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం తవ్వకాలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్లు కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆరోపించారు. యురేనియం తవ్వకాలకు అనుమతి ఇస్తే ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందన్నారు. అలాగే కప్పట్రాళ్ల, పి కోటకొండ, చెల్లెలచెలిమిల, జిల్లెడుబుడకల తదితర రెవెన్యూ గ్రామాల రైతులకు చెందిన దాదాపు 2వేల ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం దెబ్బతినే అవకాశాలున్నాయన్నారు. కావున యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండ నిలిపివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ మండల నాయకులు శేఖర్, వీరాంజనేయులు, భాష, మహేశ్వరప్ప, శ్రీరాములు, రామాంజనేయులు, భాస్కరు, శ్రీనివాసులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు రామాంజి, నరేష్, సురేంద్ర, శ్రీరాములు, రవితేజ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆద్వర్యంలో జాబ్‌మేళా

**ఆలూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త**

ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నవంబరు 2వ తేదీన జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్‌రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవిలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు శనివారం ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని ఈ జాబ్‌మేళాలో శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్, యంగ్ ఇండియా, కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో హాజరయ్యే నిరుద్యోగ యువతీ, యువకుల విద్యార్హతలు 10వ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివి 18-35 మధ్య వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకు రూ.10వేల నుండి రూ.22వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్, రెండో ఫోటోలు తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 9010003132ను సంప్రదించాలన్నారు.

## విత్తనశుద్ది....పంట దిగుబడిలో వృద్ధి

**కొత్తపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

విత్తశుద్ది ద్వారా పంట దిగుబడిలో వృద్ధి అని భూమి ద్వారా ఎటువంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు విత్తనశుద్ది తప్పని సరి అని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఆంజనేయ అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము విత్తనం వేసేటప్పుడు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలన్నారు. కేజి విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి కలుపుకొని విత్తనశుద్ధి చేయడం వల్ల భూమి ద్వారా సంక్రమించే తెగుళ్ల నివారించవచ్చున్నారు. అలాగే మినుం పంటలో చుట్టు జొన్న పంట రక్షక పంటగా వేయడం వల్ల రసం పీల్చే పురుగు ఉధృతి తగ్గించవచ్చున్నారు. మినుము పంటలో ఎర పంటగా అక్కడక్కడ ఆముదం మొక్కలు వేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ఎకరానికి 20 నుంచి 25 పసుపు నీలం రంగు జిగురు అట్టలు ఉంచాలన్నారు. మినుము పంటలో దశలో వేపనూనె స్ప్రేచేయడం వల్ల పురుగు ఉధృతి తగ్గించవచ్చున్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా నేషనల్ యూనిటీ డే

**కర్నూలు విద్య, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు యూనిటీ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కాసర్ల సురేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం యొక్క చిన్న చిన్న సంస్థానాలను అన్ని దగ్గరకు చేర్చి అఖండ భారతదేశాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషివల్లే ఈరోజు అఖండ భారతదేశాన్ని చూడగలుగుతున్నామని ఆయన యొక్క ధైర్యసాహసాలు అలాగే ఆయన స్వాతంత్ర్యం కోసం పోరాడిన పోరాటాలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని ఆయన జన్మదినాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని నేషనల్ యూనిటీ డే గా నిర్వహించడం జరుగుతుందని ప్రతిఒక్కరు సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మసులుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల మేక కో ఆర్డినేటర్ ఆర్ రఘువీర్, అకాడమిక్ టీం డా.రాజ్‌కుమార్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలతో సమర్పించి నివాళ్లు అర్పించారు.

## నాగనాథనహళ్లిలో టిడిపి సభ్యత్వ నమోదు

**ఆదోని, అక్టోబరు 30, ప్రభాతవార్త**

టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని నాగనాథనహళ్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామినాయుడు, రామస్వామి, సుబ్బారెడ్డి, విశ్వనాథ్‌గౌడ్, నరసప్ప, నాగరాజు, రామకృష్ణ, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రీయ ఏకతా దివస్

**నందికొట్కూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.రవీంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. బుధవారం జరిగిఇన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్వతంత్ర భారతదేశానికి ప్రథమ ఉప ప్రధాన మంత్రిగా హోంమంత్రిగా భారతదేశంలోని అనేక సంస్థానాలను భారతదేశ సమాఖ్యలో విలీనం చేసినటువంటి ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భారతదేశాన్ని సమైఖ్యంగా ఉంచడంలో ఆయన చేసి కృషి చిరస్మరణీయమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధిఇకారి ఖాజా హుస్సేన్ మాట్లాడుతు నేటి విద్యార్థులు అయిన మీరు రేపు కాబోయే దేశ పౌరులు, నాయకులు మరియు ఉన్నతాధికారులు కావచ్చునన్నారు. కావున మీ వంతుగా దేశ సమైఖ్యత కోసం పాటుపడాలనిఇ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ ఆర్.రఘుపతిరెడ్డి, తెలుగు అధ్యాపకులు అన్వర్‌హుస్సేన్, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, వాలెంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు చేపట్టకుంటే చర్యలు తప్పవు

**:- ఎంపిడిఓ విశ్వమోహన్**

**తుగ్గలి, అక్టోబరు 30, ప్రభాతవార్త :** ప్రతి గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాలని అలా చేపట్టని ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్యలు తప్పవని ఎంపిడిఓ విశ్వమోహన్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులపై దండోరా వేయించి పనులు కల్పించాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం కొంతమందితో అయినా పనికి వచ్చేలా చూడాలన్నారు. ఏ ఫీల్డ్ అసిస్టెంట్ అయితే పని నిర్వహించరో అట్టివారిపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఏపిఓ హేమసుందర్, ఈసి ప్రదీప్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పొలం సమస్యలకు ధరఖాస్తులు స్వీకరించిన అధికారులు

**52-బసాపురం(మంత్రాలయం), అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో రీ-సర్వే చేసిన భూముల్లో సమస్యల పరిష్కారానికి బుధవారం రెవిన్యూ అధికారులు ధరఖాస్తులు స్వీకరించారు. గ్రామంలో అధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు వైసిపి మండల అధ్యక్షులు గురెడ్డి భీంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతుల పొలాల సమస్యల పరిష్కారానికి సుమారు 60 మంది రైతులు ధరఖాస్తులు సమర్పించినట్లు ఆర్ఐ ఆదాము తెలియజేశారు. త్వరలోనే రైతుల భూముల సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి, మండల సర్వేయర్ అశోక్, విఆర్ఓ హరిత తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర సబ్‌కెనాల్ నిర్మించాలి

**దేవనకొండ, అక్టోబరు 30, ప్రభాతవార్త**

హంద్రీనీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర సబ్ కెనాల్ నిర్మించి గుండ్లకొండ, నేలతలమర్రి, గుడిమిరాళ్ల, బంటుపల్లి, బుర్రకుంట, కె వెంకటాపురం, చెల్లెలచెలిమిల, బేతపల్లి, బండపల్లి, పి కోటకొండ గ్రామాలకు సాగునీరు అందించాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీరుతో పాటు వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులను నింపడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపాలని ఇరిగేషన్ ఏఈ సోమన్నను కోరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటస్వామిగౌడ్, మల్లెపల్లి రంగడు, రమణారెడ్డి, నాగరాజుగౌడ్, గిడ్డయ్యగౌడ్, కృష్ణ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట ఆనందాల దీపాలు వెలగాలి..!

**:- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ చౌదరి, జ్యోతి దంపతులు**

**ఆలూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త**

ప్రతి ఇంట ఆనందాల దీపాలు వెలగాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ చౌదరి, జ్యోతి దంపతులు అన్నారు. బుధవారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వెలుగుల పండుగ దీపావళి తెలుగు వారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు..చెడు మీద మంచి..దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికి సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంట ఆనంద కాంతులు విరజిల్లాలని వారు ఆకాంక్షించారు.

## జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శికి మాతృవియోగం

**మద్దికెర, అక్టోబరు 30, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలోని జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి గూదూరు ధనుంజయుడుకి బుధవారం మాతృవియోగం జరిగింది. గూదూరు జయమ్మ మరణంతో కాలనీలో విషాద చాయలు అలుముకున్నాయి. పలువురు టిడిపి, వైసిపి నేతలు, కార్యకర్తలు జయమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

**పత్తికొండ, అక్టోబరు 30, ప్రభాతవార్త**

పట్టణంలో రోడ్డు కటింగ్ చేసి డ్రైనేజీ కాలువలు రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌బాల్ పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, మండల కార్యదర్శి రాజాసాహెబ్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్నలు అన్నారు. బుధవారం ఆర్డీఓకు సిపిఐ బృందం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తయినా పట్టణంలో రోజురోజుకు జనాభా పెరుగుతుందని మారుతున్న కాలానికి అనుగుణంగా రోడ్లు వెడల్పు, డ్రైనేజీలు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వైఎన్ వెంకటరాముడు, జోలాపురం కాశీ, దృమూర్తి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడు ఉమేష్‌కు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం

**:- ఎస్సి, ఎస్టి అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేసి న్యాయం చేయాలి**

**:- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ**

**ఆలూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త**



ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం గ్రామానికి చెందిన దళిత వర్గానికి చెందిన ఉమేష్ అనే యువకుడుపై అదే గ్రామానికి చెందిన కొందరు బోయ కులస్తులు అకారణంగా కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరచడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ అన్నారు. బుధవారం దాడిలో గాయపడిన ఉమేష్‌ను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో వారు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు ఉమేష్‌తో వారు మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారు. ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన ఉమేష్‌ను అకారణంగా కొందరు బోయకులానికి చెందిన వారు కట్టెలతో దాడి చేసి గాయపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75ఏళ్లు గడిచినా ఆలూరు నియోజకవర్గంలో నేటికీ గ్రామాలలో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. దళితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు తీసుకొచ్చినప్పటికీ దాడులు కొనసాగుతుండడానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఉమేష్‌పై దాడికి పాల్పడ్డ నింధితులను గుర్తించి తక్షణమే నింధితులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని బాధితుడు ఉమేష్ కుటుంబానికి వారు హామీ ఇచ్చారు. ఉమేష్‌కు న్యాయం జరుగకపోతే ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉచ్చురంగప్ప, గంగాధర్, కురుకుంద భీమప్ప మాదిగ, మణికంఠ, మనోజ్, చెన్నగ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టిడిపి

**:- మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు**

**తుగ్గలి, అక్టోబరు 30, ప్రభాతవార్త :** తెలుగుదేశం కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలో ఆ గ్రామ టిడిపి నాయకులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపాల్‌నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన కృషి చేస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు పార్టీ ఇచ్చే భీమా వారి జీవితాలకు ఒక భరోసా అన్నారు. కార్యకర్తలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెదేపా ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. దీంతో టిడిపి సభ్యత్వ నమోదు సంఖ్యను పెంచడానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు చాంద్‌భాషా, మాజీ సర్పంచ్ మసాల శీను, డాక్టర్ చంద్ర, లాలు, ఐటిడిపి నాయకుడు నాగరాజుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి కౌన్సిలర్లు వర్సెస్ వైసిపి కౌన్సిలర్లు..!

- రసాభసాగా కౌన్సిల్ సమావేశం - అజెండా ప్రారంభం కాకముందే సభ వాయిదా..
- మరుగుదొడ్ల నిధులు దుర్వినియోగంపై విచారణ జరపాలన్న బిజెపి కౌన్సిలర్లు





**ఆదోని, అక్టోబరు 30, ప్రభాతవార్త**
కౌన్సిల్ సమావేశంలో ముందుగా కౌన్సిలర్లు బాలాజీ తమ వార్డులో విద్యుత్ లైన్‌మెన్ సమస్యపై వివరించారు. బిజెపి కౌన్సిలర్లు లలితమ్మ, పద్మావతి, సురేష్‌లు గత వైసిపి హయాంలో మరుగుదొడ్ల నిధులు దుర్వినియోగంపై విచారణ జరపాలని చైర్మన్ పోడియం ముందు కింద కూర్చొని విచారణ జరపాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో వైసిపి వర్సెస్ బిజెపి అన్నవిధంగా కౌన్సిల్ సమావేశం రసాభసాగా ప్రారంభమైంది. వైస్ చైర్మన్ నరసింహులు మాట్లాడుతూ రాను రాను కౌన్సిల్ సందేశంలో వైస్ చైర్మన్లను గౌరవించడం లేదని ఒక్కొక్క కౌన్సిల్‌లో ఒక రకంగా సీట్లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. చైర్మన్ శాంత మాట్లాడుతూ కౌన్సిల్ చట్టప్రకారం ఏ విధంగా ఉందో ఆ విధంగానే తమకు సీట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విషయాన్ని మున్సిపల్ కమీషనర్‌ను కూడా అడగొచ్చని హితవు పలికారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో మున్సిపల్ కాంప్లెక్స్‌పై అజెండాలో ఉన్న అంశాన్ని ఎందుకు తొలగించారని ఆ విషయంపై ఇంతవరకు వివరణ ఇవ్వలేదని చైర్మన్ శాంతను అడిగారు. కమీషనర్ మాట్లాడుతూ కాంప్లెక్స్ విషయమై కాంట్రాక్టర్‌తో చర్చించామని విచారణ కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత పనులను పున:ప్రారంభిస్తామన్నారు. వైస్ చైర్మన్లు మాట్లాడుతూ కమిటీలను ఏర్పాటు చేసుకుని మీరే చర్చించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్లుగా మేము ఎందుకని కౌన్సిల్ నుండి వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. దీంతో అజెండా ప్రారంభం కాకముందే కౌన్సిల్ సమావేశం వాయిదా పడింది.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు







**నంద్యాల, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లా ఉన్న ప్రజలందరు దీపావళి పండుగను సంతోషముగా జరుపుకోవాలని జిల్లా మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, యన్‌యండి ఫరూక్, యంపి బైరెడ్డి శబరి, కలెక్టరు రాజకుమారి, యస్‌పి అదిరాజ్‌సింగ్ రానా అన్నారు. నేడు దీపావళి పండుగ కాబట్టి చీకటిని ప్రా=పాద్రోలుతూ వెలుగులు తచ్చే పండుగగా బారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా సమైక్యము ఈ నెల 31వ తేదిన అంటే నేడు జరుపుకునే దీపావలి పండుగ జిలా ్లలోని ప్రలి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అకాంక్షించారు. మతాబులు చిచ్చుబుడ్లు కాకరవత్తులు వెలుగులతో జిల్లా ప్రతి ఇంటిశుబాలు కలుగాలని వారు అకాంక్షించారు., బారతీయ పురానాలు ప్రకారము లోక కంటకుడైన నరకాసుడనే రాక్షసుని సంహరించిన అనందములో దుష్టశక్తులపైదైవశక్తి సాదించిన విజయానికి ప్రతీకగా చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశ్యముతో ఇంటింటా దివ్యా వెలుగుల దీపాలను వెలిగిస్తూ అనందోత్స హాల మద్య ప్రజలందరూ ఈ దీపావలి పండుగన జరుపుకుంటారన్నారు. టసాసులు కాల్చే సమయంలో పిల్లలు పెద్దఉ అందరూ తగు జాగ్రత్త లు పాటిస్తూ అనందోత్సహాలతో దీపావలిని జరునుకోవాలని కోరారు.

# రూ 50వేలు తీసుకుని.. సౌకర్యాలు ఎక్కడ..?



**నంద్యాల, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని దీపావలి పండుగ సందర్బముగా యజమానులనుండి డబ్బులు తీసుకుని సౌకర్యాలు కల్పించక పోవడముతో వారు అందోళన చేట్టారు. దీపావలి పండుగను పురస్కరించుకుని దుఖాణలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు వద్ద నుండి రూ 50000 తీసుకున్నారు కాని సరియైన సౌకర్యాలు కల్పించలేదని వ్యాపారులు అందోళన చేపట్టారు. టిడిపి నాయకులు తమ వద్ద డబుబ్లఉ తీసుకుని ఇప్పటి వరకు ఒక్క అనుమతి పత్రము కూడా ఇవ్వలేదని విఇమర్శించారు. తమ దగ్గర అదిక డబ్బులు తీసుకుని దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని అవేదన చెందతున్నారు. దీనిక తోడు తాగి వచ్చిన మహిళలు అని చూడకుండ ఇష్టము వచ్చినట్లు మాట్లాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఒక టిడిపి నాయకుడు దీపావలి షాపులను అప్పజేశారనిగి అగ్రహం వ్యక్తం చేశారు ప్రతి ఏడాది అ టిడిపి నాయకుడి బెదిరింపులకు పాల్పడుతున్నాడని అ వేదిన వ్యక్తం చేస్తున్నారు. బానా సంచా దుఖాణాల ఏర్పాట్లఓ ప్రభుత్వ అదాయనిక బారీగా గండి కూడా పడింది. రూ 7.50లక్షలు దాకా చెల్లించాల్సిన దుఖనాలు ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో ఏర్పాటు చేసిన దాఉఖాలన సంఖ్య78నుండి 82 దుఖనాలు కమర్శియల టాక్స్ కి రూ 14800 చెప్పున చెల్లించిన దుఖనాలు కేవలము 31 మాత్రమే కమర్శియల్ ట్యాక్స్ చెల్లించకుండా మిగిలిన దుఖాణలుఎలా కొనసాగిస్తారు. ట్యాక్స్ చెల్లించాలని కోరుతున్న సిటిఓ సుజిత, అసలు బానా సంచాల దుఖాణల ఏర్పాటుకు అర్డిఓ అనుమతి ఉందా అంటు ప్రశ్నిస్తున్నారు. కమర్శియల్ ట్యాక్స్ రుసుము చెల్లించిన దుఖాణాల్లో సరుకు సీజ్ చేస్తామని సిటిఓ అనడముతో డబ్బులు చెల్లించిన యజమానులు అందోళ చేపట్టారు. కమర్శియల్ ట్యాక్స్ అదికారులపై రాజకీయల వత్తిడులు అదికము అయ్యాయనే అరోపనులు ఉన్నాయని అంటున్నారు. ప్రభుత్వ అదాయానిక గండి పటడముతో ఉన్నతాదికారులనుండి సిటిఓఅదికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారము అసలు బాణా సంచా విషయంలో ప్రభుత్వం అదాయానికి గండి కొట్టుతున్నదెవరు గత వైసిపి ప్రభుత్వంలో ఏవిదముగా జరిగిందో కూటమి ప్రభుత్వంలో అదే తంతు జరుగుతోందని చెప్పక తప్పదు మొత్తం మీద బాణా సంచా విక్రయాల్లో తెలుగు తమ్ముళ్ల వల్ల బారీగా గండి పడిందని చెప్పక తప్పదు.

# ఉల్లి... లొల్లి.. రైతులు బేజారు

- ఉల్లిగడ్డలకు బిడ్డింగ్ రాయని అధికారులు
- కమిషన్ ఏజెంట్లు సరుకును బయటకు పంపకపోవడంతో ఇబ్బందులు
- రైతులకు భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- సరుకులు ఒకే గేటు ద్వారా లోపలికి బయటకు పంపడం



**కర్నూలు అర్బన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డుకు తెచ్చుకున ఉల్లిగడ్డలు రైతులు భారంగాను బరువుగాను ఎందుకు వచ్చామా అనే బాధతో అవేదనపడుతూ ఏమి చేయలేని పరిస్థితిలో నిరీక్షిస్తు తెచ్చుకున్న ఉల్లిగడ్డలు అమ్ముకోవడానికి రోజుల తరబడి ఎదురుచుసు_న్నారు. నాలుగు రోజుల క్రిందట మార్కెట్‌యార్డు కమిటీ, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు కలిసి ఉల్లిగడ్డలపై సోమవారం, బుధవారం, శనివారం రోజులు మాత్రమే క్రయ విక్రయాలు జరుగుతాయని తీర్మాణం చేశారు. అయితే గతంలో రోజు విక్రయాలు జరిగినా సమస్య పూర్తిగా తీరేది కాదు. ఇప్పుడు వారంలో మూడు రోజులు మాత్రమే ఉల్లిగడ్డలపై క్రయ విక్రయాలకు అనుమతి ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్ని ఇబ్బందులు ఎదురవుతాయో గమనించాల్సిన అవసరం ఉంది. ఈవిధమైన సమస్యలు ఉన్నా ఒకటిరెండురోజుల్లో క్రయ విక్రయాలు జరిగేవి. అయితే ఈమద్యన నిర్ణయించిన రోజు విడిచి రోజు వ్యాపారం ఉల్లిగడ్డలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అటు మిగతా రోజుల్లో మిగతా పంట ఉత్పత్తులపై క్రయ విక్రయాలు నిర్ణయం తీసుకోవడంతో మార్కెట్‌యార్డులో ఉల్లిగడ్డల నిల్వలు ఎక్కడికక్కడ అధికంగా నిలిచిపోయాయి. ప్రధానంగా ఉల్లిగడ్డలు కొనుగోలు చేసిన వ్యాపారులు సరుకును బయటకు పంపడానికి వాహనాలు లేవని గత వారం నుండి అడఫా దడఫా సరుకు బయటకు పంపడం జరుగుతుంది. దీని వల్ల సాయంకాలం ఉల్లిగడ్డల లోడుతో మార్కెట్‌యార్డుకు వచ్చే వాహనాలు అధికం అవడంతో ట్రాఫిక్‌కు పూర్తి అంతరాయం కలుగుతుంది. సాయంత్రం లోడుతో వచ్చిన సరుకు అర్ధరాత్రి ఎన్నిగంటలకు మార్కెట్ లోపలికి వెళ్తుంతుందో ఏవరికి తెలియని పరిస్థితి. ప్రధాన కారణం... ముఖ్యంగా ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకే గేటు ద్వారా వాహనాలు లోపలికి, బయటకు రావడం పోవడం ప్రధాన కారణం. దాని కారణంగా అటు అలస్యం ఇటు ట్రాఫిక్ రద్దీ పెరడం జరుగుతుంది. కొంత మంది రైతులకు బిల్డింగ్‌లో తాము తెచ్చుకున్న సరుకును రాయనందును సమస్య పెరుగుతుంది. రైతులు ఎందుకు రాయలేదు అని అడిగితే సరుకు పచ్చిగా ఉందని సరుకు బాగలేదని చెప్పడం హాస్యాస్పదం. చేసేది ఏమి లేక రైతులు మార్కెట్‌యార్డులోనే వెనుకభాగం వైపు కొంత మంది కూలీలను పెట్టి గ్రేడింగ్ చేయడం జరుగుతుంది. అలా చేయడం వల్ల రైతులకు అదనంగా ఒక సంచికి రూ.20లు ట్రాన్స్‌ఫర్ అఫ్ అండ్ డౌన్ రూ.30లు అదనంగా భారం అవుతుంది. ఈసరుకు అమ్ముకొని పోవడానికి రైతుకు కనీసం రూ.10 వేల వరకు నష్టం వాటిల్లుతుందని రైతులు అవేదన చెందుతున్నారు. చివరికి రైతులు తాము తెచ్చుకున ్న రైతులు గిట్టుబాటు ధర లేకున్నా ఏదో ఒక ధర రాసినా కూడ ఈ అదనపు బరువు పడేది కాదని తిండి నిద్రమానుకొని తెచ్చుకున్న డబ్బులు అయిపోయి నరకయాతన పడుతున్నామన్న అవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కమిషన్ ఏజెంట్లు కొనుగోలు చేసి ఉల్లిగడ్డలను నిల్వ ఉంచి వారు ఏర్పాటుచేసే వాహనాల్లోనే సరుకు బయటకు వెళ్లాలని ఆకారణం చేత వాహనాలు దొరకడం లేదని నేపంతో ఎక్కువశాతం యార్డులో ఉల్లిని నిల్వ ఉంచారు. దీని కారణంగా బయటకు నుంచి వచ్చే ఉల్లిగడ్డలు అధికం అవడంతో స్థలం లేక మార్కెట్‌యార్డులో సమస్యలు తీవ్రం అయ్యాయి. బుధవారం పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వ ్యవసాయ మార్కెట్‌యార్డుకు వచ్చి రైతులను పరామర్శించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని కర్నూలు జిల్లా రైతులు ఉల్లిపంటను అద్భుతంగా సాగుచేశారని హర్షించదగింద న్నారు. ఎంతో ఆశతో వారు కర్నూలు మార్కెట్ యార్డుకు సరుకును తీసుకురావడం ఇక్కడ వారికి సరైన వసతులు కల్పించకపోవడం గిట్టుబాటు ధర లేకపోవడం ఎక్కువ ఉల్లిపంట మన జిల్లాలో పండించడం, మార్కెట్‌యార్డుకు ఎక్కువ సరుకు వస్తున్నందుకు స్థలం లేదని మార్కెట్ అధికారులు చెప్పడం జరిగింది. గత ప్రభుత్వంలో ఉల్లిగడ్డలను మా ప్రభుత్వమే కొనుగోలు చేసిందని ఇప్పుడు ఎందుకు కొనుగోలు చేయలేకపోతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మార్కెట్‌యార్డు కార్యదర్శిని కాటసాని రాంభూపాల్‌రెడ్డి అడగ్గా ఎందువల్ల లేటు అవుతుందని ఖాళీ స్థలంలో కూడ ఎందుకు ఉల్లిగడ్డలను దింపుకున్నారని ముఖ ్యంగా కొనుగోలు చేసిన ఉల్లిగడ్డలను కమిషన్ ఏజెంట్లు ఎందుకు తీసుకుపోవడం లేదని ప్రశ్నించారు. అయితే వేరే వాహనాల ద్వారా కమిషన్ ఏజెంట్లు సరుకును బయటకు పంపవచ్చు కదా అని ప్రశ్నించగా అధికారులు కమిషన్ ఏజెంట్లు వాళ్లు మాత్రమే తీసుకెళ్తారని చెప్పారు. ఏది ఏమైనా రైతులకు నష్టం జరిగితే సహించలేమని వారికి గిట్టుబాటు ధర కల్పించి వీలైనంత త్వరగా కొనుగోలు చేసే ఏర్పాటు చేయమని కాటసాని రాంభూపాల్‌రెడ్డి కోరారు. అంతే కాకుండా టెండర్ ప్రక్రియ 11 గంటలకు మొదలయితే అలస్యం అవుతుందని ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అయితే బాగుంటుందన్నారు.

# 4వేల లీటర్ల బెల్లంఊట ధ్వంసం



**బనగానపల్లె, అక్టోబర్30, ప్రభాతవార్త:**
అవుకు మండలంలోని గడ్డమేకలపల్లె గ్రామంలో బుధవారం 4వేల లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు సెబ్ వర్ధనాదేవి తెలిపారు. సెబ్ సీఐ తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్, నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు ఆదేశాల మేరకు నంద్యాల డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణదాస్ వారి సిబ్బంది, కోవెలకుంట్ల ఎక్సైజ్ ఎస్ఐ, వారి సిబ్బంది, బనగానపల్లె ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి, వారి సిబ్బందితో కలిసి బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని గడ్డమేకలపల్లె, రామావరం, గుండ్లశింగవరం గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో నాటుసారా తయారీ స్థావరాల పై తమ సిబ్బందితో కలిసి విస ృత దాడులను నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్దంగా ఉంచిన నాలుగు బట్టీల్లో ఉన్న 4వేల లీటర్ల బెల్ల ంఊటను మరియు సారా తయారీ సామాగ్రిని ధ్వంసంచేసినట్లు సెబ్ సీఐ వర్ధనాదేవి తెలిపారు. సారా తయారీదారులు తమ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లోలో సీఐతోపాటు బనగానపల్లె ఎక్సైజ్ ఎస్ఐ కమలాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య



**ఆదోనిలీగల్, అక్టోబర్30, ప్రభాతవార్త;**
ఆదోని-ఇస్వీ రైలే ్వస్టేషన్‌ల మధ్య కి.మీ. నం.497/19-20 వద్ద ఆదోని పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన బి.భార్గవ్(18) అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. రైలే ్వ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భార్గవ్‌కు గుండె సమస్య ఉండడం వల్ల మనస్థాపానికి గురై రైలు నం.11311 కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. తీవ్రమైన రక్త గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త ఆస్పత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైలే ్వ పోలీసులు తెలిపారు.

# జిల్లా సమస్యలను వివరించిన జిల్లా టిడిపి అధ్యక్షులు



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయం నందు వారి కారా ్యలయంలో కలిసి జిల్లా సమస్యలు విన్నవించడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో 26వ తేది నుండి చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. జిల్లాలో పార్టీ సభ్యత్వం ముమ్మరంగా కొనసాగుతుందని నియోజకవర్గస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, తమ పరిధిలో సభ్యత్వ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా కొనసాగిస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఆకర్శితులై స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ నమోదు తీసుకుంటున్నారని, సూపర్ సిక్స్ పథకాలు పార్టీని ప్రజలకు మరింత చేరువయ్యేలా చేస్తున్నాయని అధినేతకు వివరించారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణకు ప్రభుత్వ పరంగా తగిన చర్యలు చేపట్టెందుకు అధికారులకు సూచనలు చేయాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల అంశాలను అధినేత దృష్టికి తేవడం జరిగిందన్నారు.

# నారాయణ పాఠశాలలో దీపావళి వేడుకలు




**కర్నూలు విద్య, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంబరాలకు స్కూల్ ఏజీఎం అన్వర్ బాషా ముఖ్య అతిథిగా హాజరయి దీపావళి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. చెడుపై మంచి సాధించి విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. చిన్నారులు ప్రమిదలను వెలిగించి టపాసులు, చిచ్చుబుడ్లు, బానసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరిదేవి, రాధ పాల్గ్గొన్నారు.

# కోడుమూరులో తృటిలో తప్పిన.. పెను ప్రమాదం

- ప్రధాన కూడలిలో ఆయిల్ ట్యాంకర్‌కు బ్రేక్ ఫైయిల్
- జనం మీదకు దూసుకు రావడంతో పరుగో .. పరుగో...
- పోలీసుల అజాగ్రత్తలే .. ట్రాఫిక్‌లకు అంతరాయం




**కోడుమూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో జరిగిన ఘోర ప్రమాదం తృటిలో తప్పిపోవడంతో అక్కడ ఉన్న వ్యాపారులు, జనమంతా ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలో నిత్యం జన సంచారం ఉన్న ప్రధాన కూడలిల్లో ఎప్పుడు ఏ సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయో .. అన్న దానిపై ఆ ప్రాంతం క్షణ .. క్షణం భయంతో జనావాసాలు సాగించాల్సి వస్తోంది. ఇటు వ్యాపారస్థులు, అటు ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరకుల కొనుగోలుకై వచ్చే వారంతా బిక్కు బిక్కు మంటూ ఆ కూడలిని దాటాల్సి వస్తోంది. ఇలా నిత్యం రద్ధీగా మారిన ఆ ప్రాంతంలో ఏర్పడే ట్రాఫిక్ అంతరాయాలపై వస్తున్న ఇబ్బందులపై ఇక్కడ స్థానిక కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు, స్థానిక పోలీసులు కానీ తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంతో ఈ కూడలి ప్రమాద జోన్‌గా మారిందని చెప్పవచ్చు. అంతే గాక ఈ కూడలికి అడుగు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నా .. ట్రాఫిక్‌పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. ఉదయం జరిగిన పెను ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక పాత బస్టాండు దగ్గర ఉన్న మెయిన్ బజారు చిన్నపాటి వ్యాపారల నుంచి హోల్ సెల్ వ్యాపారాలకు కేంద్రంగా మారింది. అందుకే ఈ బజారులో ఉదయం 6.00 గంటల ఉంచి రాత్రి 9.00 గంటల వరకు రద్దీగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అంతే గాక ఈ ప్రధాన కూడలిలో ఉన్న అన్ని వ్యాపార రంగాలకు ఇతర ప్రాంతాల నుంచి లారీలలో సరుకులను తీసుకురావడం జరుగుతోంది. లారీలల్లో వచ్చే సరుకులను ఆన్‌లోడింగ్ చేసే సమయంలో ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు మరింత ఇబ్బందులు తీవ్రం అవుతున్నాయి. వీటి మాదిరిగానే బుధవారం ఉదయం ఇక్కడ ఉన్న ఆయిల్ వ్యాపారికి ఆయిల్‌ను లోడింగ్ చేసేందుకు వచ్చిన ఆయిల్ ట్యాంకర్‌కు బ్రెక్ ఫైయిల్ కావడంతో ఒక్క సారిగా ట్యాంకర్ రోడ్డుపై చిన్న వ్యాపారాలు సాగించే వారిపై, సరుకుల కోసం వచ్చిన జనాలపై దూసుకు రావడంతో ప్రాణాలను అరచేతిలో పట్టుకొని పరుగులు తీసారు. ఈ ప్రమాదంలో టెంకాయల వ్యాపారం చేసుకునే మల్లమ్మకు తీవ్ర గాయాలకు గురైంది. అంతే గాక ఇక్కడ ఉన్న తమల పాకులు, కూరగాయల వ్యాపారుల సరుకులంతా లారి తొక్కుకుంటూ దూసుకొచ్చింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి జనాల మీదకొచ్చిన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన మల్లమ్మను స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంకు తరలించి, ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఏది ఎమైన ఇలాంటి సంఘటలను మళ్లీ పునరావృతం కాకుండా పోలీసులు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జేసిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
జిల్లా జాయింట్ కలెక్టరు బి నవ్యను ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు మరా ్యదపూర్వకంగా కలిశారు. జి జి హెచ్ నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత జేసిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించిన పలు విషయాలపై వారు చర్చించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమానికి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి.. : ఎంఎల్ఏ

: ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మిరియాల దాసు పదవి విరమణ

: అధికార యంత్రాంగం ప్రజలకు సేవలు అందించిన్నప్పుడే అరుదైన గౌరవం ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్



**ఆత్మకూరు, అక్టోబర్30, ప్రభాతవార్త:**
ప్రతి ఉదో ్యగికి పదవి విరమణ తప్పని సరిగ్గా ఉంటుందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య తెలిపారు. బుధవారం పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి మిరియాల దాసు పదవి విరమణ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ముందుగా ఆర్‌డిఓ దంపతులకు శాలువలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉదో ్యగులు తమ కర్తవ్యాని నేరవేరుస్తూ ప్రజలకు స్నేహ పూర్వకంగా సేవలు అందంచిన్నప్పుడే ప్రజల నుంచి అధికారులకు అరుదైన గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిధులుగా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి రామాంజి నాయక్, ఆర్‌డిఓ దంపతులను ఘనంగా సత్కరించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొంది ఎన్నో సమస్యలను అధికారులు పరిష్కార మార్గం చూపే విదంగా విధులు నిర్వహించడం హర్శించదగ విషయమన్నారు. సమాజంలో సర్వం కోలో ్యిన నిరుపేద కుటుంబాలకు ఎంతో మందికి అండగా నిలచిన ఆత్మకూరు ఆర్‌డిఓ మిరియాల దాసు సేవలు మరవలేనివి అన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో బాధ్యతలు చేపట్టిన్నప్పటి నుంచి భూ సమస్యలపై ఎంతో మందికి న్యాయ పరిష్కారం చేసి వృత్తిలో భాగంగా విధి నిర్వహణలో ఉంటూ ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడడమే ప్రభుత్వ ఉద్యోగుల ఆశయమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఉద్యోగి అనుకున్న ఆశయాలను సాదించుకుంటూ ముందుకు వెళ్తే ఎన్నో శిఖరాలు పొందవచ్చని అన్నారు. సామాజిక వర్గంలో కష్టపడి పైకి వచ్చి ఈరోజు తోటి ఉద్యోగుల ముందు రెవెన్యూశాఖలో కీలకమైన ఉద్యోగిగా గుర్తింపు పొందడం గొప్పవరమన్నారు. నాకు విధి నిర్వహణలో అన్ని సామాజిక రంగాల ప్రజలు, నాయకులు, అధికారులు సహకరించిన్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల తహ శీల్దార్‌లు, విఆర్‌ఓలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, సచివాలయ సిబ్బంది, సిఐలు, ఎస్‌ఐలు, వివిద సామాజిక రంగాల ప్రజానేతలు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

